దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 247 | ది. 7-12-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-




అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విశాఖ పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు -విశాఖపట్నం, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :

# సంగీతానికి ప్రపంచాన్ని ఏకం చేసే శక్తి ఉంది

## కేంద్ర పెట్రోలియం,సహజ వాయువులు,పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి

- భారత దేశాన్ని ప్రపంచ సాంస్కృతిక పర్యాటకానికి కేంద్రంగా మారుస్తాం
- సంగీతానికి ప్రపంచం నలుమూలల నుండి ప్రజలను ఆకర్షించే శక్తి
- కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంతో తెలుగు సంస్కృతికి పునః వైభవం
- భారతదేశ సాంస్కృతిక గొప్పతనానికి వేదిక కృష్ణవేణి సంగీత నీరాజనం




**విజయవాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** కర్ణాటక సంగీతంలో అనాదిగా వస్తున్న సంప్రదాయాలను, తెలుగు సంస్కృతికి, సాహిత్యానికి గల గాఢ అనుబంధాన్ని చాటిచెప్పే ఉత్సవం కృష్ణవేణి సంగీత నీరాజనం అని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువులు, పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో శుక్రవారం చేపట్టిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువులు, పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ముందుగా అందరికీ నమస్కారం అని తెలుగులో చెప్పారు.. అనంతరం కృష్ణవేణి సంగీత నీరాజనం 2వ ఎడిషన్ ప్రారంభోత్సవంలో మీ అందరితో కలిసి పాల్గొనడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి జీవం పోయడంలో కృషి చేసిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర టూరిజం శాఖ అంతేకాకుండా ఎంతో అంకిత భావంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు నా హృదయ పూర్వక అభినందనలు అన్నారు. కొన్ని వారాల క్రితం, కర్ణాటక సంగీతంలో మైసూరు సంగీత సుగంధ ఉత్సవంలో భాగమయ్యే అవకాశం నాకు లభించింది. ఈరోజు ఇక్కడ కృష్ణవేణి సంగీత నీరాజనంలో, కర్నాటక సంగీతానికి తెలుగు భాష మరియు సాహిత్యం మరియు అన్నమాచార్య, రామదాసు, త్యాగరాజు, మరెన్నో గొప్ప స్వరకర్తల పై మేము మా దృష్టిని మరల్చామన్నారు. కేరళలోని ట్రావెన్‌కోర్ రాయల్టీ యొక్క అమూల్యమైన సహకారం, ప్రత్యేకించి స్వాతి తిరునాల్, కొన్ని అత్యంత అద్భుతమైన కర్నాటక కృతులను స్వరపరిచారు. ఇది కేరళలో ఇలాంటి పండుగకు ఇతివృత్తం కావచ్చునన్నారు. ఇటువంటి సంఘటనలు ఈ సంప్రదాయాలకు నివాళులర్పించడం మాత్రమే కాకుండా, ప్రాంతాల అంతటా మన సాంస్కృతిక వారసత్వం యొక్క పరస్పర అనుసంధానంపై మరింతగా పెంచుతాయన్నారు. కర్ణాటక సంగీత సౌందర్యాన్ని శ్రీకాకుళం, అహోబిలం, మంగళగిరి, రాజమండ్రి మరియు తిరుపతి వంటి ప్రాంతాలకు తీసుకెళ్లి ఆధ్యాత్మిక మరియు వారసత్వ ప్రదేశాలలో ఈ కార్యక్రమాలను నిర్వహించాలనే నిర్ణయాన్ని నేను ఎంతో అభినందిస్తున్నానన్నారు. అలా చేయడం ద్వారా, ఈ పండుగ యొక్క సారాంశం కేవలం పట్టణ కేంద్రాలలోనే కాకుండా చిన్న పట్టణాలలో కూడా అనుభూతి చెందుతుందని నిర్వాహకులు నిర్ధారిస్తారు, సంగీతం, వారసత్వం మరియు స్థానిక సంఘాల మధ్య లోతైన సంబంధాన్ని పెంపొందించారన్నారు. ఆధ్యాత్మికత మరియు చరిత్రతో నిండిన ఈ వేదికలు, కర్ణాటక సంగీతం యొక్క దైవిక కళకు సరైన నేపథ్యాన్ని అందించామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మన దేశం యొక్క సాంస్కృతిక ప్రాధాన్యతను సంరక్షించడంలో మరియు ప్రోత్సహించడంలో సహాయపడతాయన్నారు..ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం, దేశం యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ చరిత్ర మరియు సంస్కృతి పట్ల విస్తృతమైన ఉత్సాహాన్ని పేర్కొంటూ, అంతర్జాతీయ పర్యటనల నుండి తన పరిశీలనలను ప్రధాని మోదీ పంచుకున్నారన్నారు.

# టెక్నాలజీ – ఇన్నోవేషన్‌పైనే ఫోకస్

- అవే అభివృద్ధికి ప్రధాన వనరులు
- నాలెడ్జ్ హబ్‌గా ఏపీని నిలపడమే లక్ష్యం
- డీప్ టెక్ ఇన్నోవేషన్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



**విశాఖపట్నం, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** అత్యాధునిక సాంకేతికత – ఇన్నోవేషన్ అభివృద్ధికి దోహదం చేస్తాయని, ఈ విషయంలో ముందుండాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా నిలిపాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం.. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ నేతృత్వంలో నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్' సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 'షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవర్నెన్స్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ఎలా అభివృద్ధి చేశామనేది వివరించారు. ఇంకా ఏమన్నారంటే..... 1996లో ఐటీ గురించి మాట్లాడిన నేను, ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడటం సంతోషంగా ఉంది. ఐటీ రంగంపై ఎలాంటి అంచనాలు లేకపోయినప్పటికీ ముందుచూపు వల్లే ఆ రంగంలో మేటిగా నిలిచాం. నాడు పైసా ఖర్చు లేకుండా కేవలం భూమి మాత్రమే ఇచ్చి పీపీపీ విధానంలో హైటెక్ సిటీ నిర్మించాం. నాడు ఉమ్మడి రాష్ట్రానికి కంపెనీలు తీసుకురావడానికి అమెరికా వెళ్లి ఐటీ పెద్దలను కలిసి భారతీయుల్లో ఉన్న సాంకేతిక నైపుణ్యం గురించి వివరించాను. అప్పటి వరకు 20 విద్యా సంస్థలు కూడా లేని రంగారెడ్డి జిల్లాలో 200 నుండి 250 ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటయ్యేలా ప్రోత్సహించాం. నాడు మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్ ఎలా తీసుకొచ్చానో మీ అందరికీ తెలుసు. ప్రస్తుతం అందరం డీప్ టెక్ గురించి మాట్లాడుతున్నాం. టెక్నాలజీ అనేది ఒక విప్లవం లాంటిది. నేను స్మార్ట్ ఫోన్ల ప్రాధాన్యత గురించి మాట్లాడితే నన్ను ప్రశ్నించారు. కానీ నేడు మన జీవితంలో టెక్నాలజీ భాగమైంది. ఐటీని ఉపయోగించుకోకపోయి ఉంటే ఆర్థిక వ్యవస్థలో మిగతా దేశాలతో పోటీ పడేవాళ్లం కాదు. ఇక డీప్ టెక్‌లో ఏఐ, బ్లాక్‌చెయిన్, మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ వంటి విధానాలు వచ్చాయి. వీటన్నింటినీ ఇప్పుడు ఎలా ఉపయోగించాలనేది ముఖ్యం. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. ఇకపై ప్రతి 3 నెలలకు ఒకసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తాం. భారతదేశంలో తప్ప ఏ దేశంలోనూ ఆధార్ విధానం లేదు. ఆధార్ అనుసంధానం చేయడం వల్ల అద్భుతాలు చూస్తున్నాం. ప్రధాని మోదీ భారతదేశాన్ని గర్వించేలా చేశారు. మన దేశానికి ప్రపంచవ్యాప్తంగా మోదీ బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారు. మారుతున్న పరిస్థితుల్లో ఇప్పుడు మీరు గంట ప్రాతిపదికన లేదా మీకు నచ్చిన సమయంలో హైబ్రిడ్ మోడల్ లో పని చేయవచ్చు. ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలని బలమైన సంకల్పంతో ఉన్నాను. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెద్దమొత్తంలో డేటా ఉంది. ఏఐ ద్వారా తక్కువ సమయంలోనే సరైన నిర్ణయాన్నితీసుకోవడానికి ఉపయోగపడుతుంది. వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేసేందుకు సందేశం పంపడంతో పాటు, పంట తెగుళ్లను గుర్తించవచ్చు. తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగుమందులను తక్కువ సమయంలో పిచుకారీ చేయడంతో పాటు అనర్ధాన్ని తగ్గించవచ్చు. డ్రోన్ ద్వారా నిఘా పెట్టి శాంతి భద్రతలు కాపాడటానికి, ఇంకా వైద్య సేవల కోసం కూడా ఉపయోగించి వైద్య ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చు. ప్రస్తుతం మేము స్వర్ణాంధ్ర 2047 విజన్ సిద్ధం చేస్తున్నాము. అందులో 10 ప్రణాళికా సూత్రాలను ప్రధానంగా తీసుకొన్నాం. విజన్ ప్రకారం 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పని చేసి సాధిస్తాం. గత ఐదేళ్ల అసమర్థ పాలన వల్ల కొన్ని వారసత్వ సమస్యలు తలెత్తాయి. వాటిని సరిదిద్దుతున్నాం. P4 విధానంతో పేదరికాన్ని రూపుమాపవచ్చు. దేశానికి జనాభానే ఒక ఆస్తి. జనాభా సమతుల్యత గురించి అందరూ ఆలోచన చేయాలి. కొరియా, జపాన్, యూరప్ దేశాల్లో జనాభా లేమి సమస్య తలెత్తింది. యువత లేక పెరుగుతున్న వృద్ధుల సంఖ్యతో ఆ దేశాలు కలవరపడుతున్నాయి. భారతీయ ఐటీ నిపుణుల్లో అత్యధికులు ఏపీ, తెలంగాణకు చెందినవారే ఉన్నారు. రానున్న రోజుల్లోనూ సాంకేతికరంగంలో తెలుగువారిదే పైచేయిగా నిలవాలి. జనాభా, సాంకేతికతను సక్రమంగా నిర్వహించినట్లయితే భారతదేశం ప్రపంచానికే సేవా కేంద్రంగా మారుతుంది. అధిక సంపద కలిగిన వారు పేదలను దత్తత తీసుకుంటే వారు కూడా ఉన్నత స్థాయిలోకి వస్తారు. తద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. దీనికోసం అందరూ చేతులు కలపాలి. పేదరికాన్ని రూపుమాపి అసమానతలను తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. డీప్ టెక్‌తో మనం ఉపాధి మార్గాలను సృష్టించగలం. సాంకేతికతను నమ్ముకుంటే ఉపాధికి కొదవ ఉండదు. డీప్ టెక్ ద్వారా సంపదను సృష్టించగలం. దీని కోసం మరిన్ని ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ లో ఉపాధిని సృష్టించడానికి కో–వర్కింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తాం. స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ కోసం ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ విద్యా సంస్థలను తీసుకురాబోతున్నాం. నాలెడ్జ్ ఎకానమీకి భవిష్యత్ నగరంగా వైజాగ్ సిటీ నిలుస్తుంది.

# ప్రజా పాలనలో ప్రజలకు పలు రాయితీలు..

- ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్





**హైదరాబాద్,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసిన వాగ్దానాల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతుల రుణాల మాఫీ వంటి పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలు మెచ్చేటు వంటి పలు పథకాలను అమలు చేయడానికి సమాయత్తమవుతోంది. ముఖ్యంగా త్రాగునీటి సమస్యను తీర్చనున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలంగాణలో 'ప్రజల పాలన – ప్రజా విజయోత్సవాలను' రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘాలు ఉత్పత్తి చేస్తున్న (టెస్కో) వస్త్రాలను కొనుగోలు చేస్తున్న వారికి 40 శాతం రిబేట్ పై అమ్మకాలు జరుపుతున్నది. అలాగే తెలంగాణ హస్తకళల అభివృద్ధి గోల్కొండ విక్రయశాలల్లో కూడా 30 శాతం రిబేటుపై చేనేత వస్త్రోత్పత్తులను అమ్మకాలు జరుపుతున్నట్లు హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ కమిషనర్ (టెస్కో) రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ అండ్ ఎండి ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ చెప్పారు. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న చేనేత చీరలకు, వివిధ రకాలైన పలు ఉత్పత్తులకు దేశ విదేశాలలో మంచి ఆదరణ ఉందని వారసత్వ సంపదగా తెలంగాణకు ఎనలేని గుర్తింపు ఉందని శైలజా రామయ్యర్ అన్నారు. నగరంలోని 50 స్టాళ్లల్లో తెలంగాణలో ఉన్న టెస్కో షోరూమ్లలోను ఈ రిబేటు అందిస్తున్నామని ఆమె అన్నారు. పోచంపల్లి, నారాయణపేట, సిద్దిపేట, గద్వాల్, గొల్లభామ, ఇమ్రూ, పీతాంబరి, రామప్ప, వెంకటగిరి, కలంకారి, టవల్స్ లుంగీలు, బెడ్ షీట్స్ చుడిదార్లతో పాటు ఇంకా ఎన్నో రకాల ఉత్పత్తులతో పాటు రెడీమేడ్ షర్టు, గార్మెంట్స్ కూడా లభ్యం అవుతున్నాయి. తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థకు చెందిన గోల్కొండ విక్రయశాలల్లో 30 శాతం రిబేట్ పై చేనేత వస్త్రోత్పత్తులను అమ్మకాలు జరుపుతున్నారు. అలాగే 20శాతం రిబేట్ పై చిత్రి, బంజర్, సిల్వర్, ఫిలిగ్రీ, బ్రాస్ వేర్, డోక్రా, నిర్మల్ పెయింటింగ్స్, రాళ్లతో పొదిగిన గాజులు తదితర చేతి ఉత్పత్తులను షోరూమ్లలో అమ్ముతున్నారు. వీటిని తెలంగాణలోని హైదరాబాద్ గన్ ఫౌండ్రీ, ముషీరాబాద్, సికింద్రాబాద్, బంజారాహిల్స్, వరంగల్, సంగారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, యాదగిరిగుట్ట, న్యూఢిల్లీ, కలకత్తాలోని షోరూంలో అమ్మకాలు జరుపుతున్నారు. తెలంగాణలో అద్భుతమైన హస్త కళాకారులు ఎందరో ఉన్నారు. వారసత్వంగా వస్తున్న కళారూపాలను కాపాడుకుంటూ వస్తున్నారు. వారిని ఆదరించి ప్రోత్సహించవలసిన బాధ్యత మనపై ఉంది.

# నాలో ప్రాబ్లం ఉందంటూ జగన్ సంచలనం!



**విజయవాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆత్మ పరిశీలన దిశగా అడుగులు వేస్తున్నారా అంటే దానికి జవాబు కాలమే చెప్పాలి. ఎందుకంటే విజయం ఎపుడూ అందరిది. అపజయం ఒంటరిది. అనాథగా ఉంటుంది. వైసీపీ చరిత్రలో కనీ వినీ ఎరుగని విజయం సాధించిన నాడు అది తమ ఘనతే అని అంతా చెప్పుకున్నారు. కానీ ఓటమిని మాత్రం ఎవరూ భుజాన వేయలేకపోతున్నారు. ఆఖరుకు జగన్ కూడా ఈ ఘోర పరాజయాన్ని నెత్తిన పెట్టుకోలేకపోతున్నారు. ఎందుకు ఓడామన్నది తెలియడం లేదని వైసీపీ నేతలు సైతం తల్లడిల్లుతున్నారు. అయితే విజయానికి ఒక్కటే కారణం ఉండొచ్చు కానీ పరాజయానికి సవాలక్ష కారణాలు ఉంటాయి. వెతికి పట్టుకుంటే కచ్చితంగా అవి దొరుకుతాయి. మరి వైసీపీ అధినేత ఆ పరాజయానికి సంబంధించిన కారణాలు వెతికి పట్టుకున్నారా అంటే పట్టుకున్నారు. అయిత అవి పాజిటివ్ వేలోనే అని కూడా అంటున్నారు. తనలోని అతి మంచి తనం అతి నిజాయతీ ఈ రెండూ పెద్ద ప్రాబ్లంస్ అని జగన్ చెబుతున్నారు. వాటి వల్లనే తాను 2024 ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యానని ఆయన చెబుతున్నారు. అంటే ఇది ఓటమిని అంగీకరించడమే కానీ అది పూర్తి స్థాయిలో ఆత్మ పరిశీలన అవుతుందా అన్న చర్చ సాగుతోంది. అతి మంచితనం అతి నిజాయతీ అన్నవి పాజిటివ్ విషయాలే. అలా తన పాజిటివిటీని చెప్పుకుంటూ జగన్ ఓటమి చెందామని అంటున్నారు. అయితే ఈ రెండూ ఎంతో కొంత పాత్ర వహించవచ్చు కానీ అత్యధికమైన కారణాలు ఇంకా ఉన్నాయని అంటున్నారు. అవేంటి అంటే క్యాడర్ ని పక్కన పెట్టడం, పార్టీని పూర్తిగా గాలికి వదిలేయడం. కొందరినే నమ్ముకుని తాడేపల్లిలో నాలుగు గోడల మధ్యన ఉండిపోవడం, ఎదుటి పక్షం వ్యూహాలను సరిగ్గా అంచనా వేయలేకపోవడం, తమ మీద అతి ధీమా, ఎదుటి పక్షం మీద పూర్తిగా తేలిక భావం, పార్టీలో అంతా తానే అన్న భావన. తనను చూసే జనాలు ఓటు చేస్తారు అన్న ఆలోచనలు ఇలా ఎన్నో పార్టీ పరంగా ఉన్నాయి. ప్రభుత్వ పరంగా చూస్తే కేవలం సంక్షేమాన్ని నమ్ముకోవడం అభివృద్ధిని అయిదేళ్ల విలువలైన కాలంలో ఇదీ అని చూపించలేకపోవడం, అప్పులు ఎక్కువ చేశారా తక్కువ చేశారా అన్నది పక్కన పెడితే సంపద మాత్రం సృష్టించలేకపోయారు అన్న విమర్శలు ఎదుర్కోవడం ఇలా చెప్పుకుంటే రామకోటి మాదిరిగానే ఉన్నాయి. అయితే జగన్ బయటకు అంగీకరించకపోయినా చెప్పకపోయినా కూడా ఆచరణలో చూపిస్తున్న విషయం అయితే ఒకటి ఉంది. అదే క్యాడర్ తో మమేకం కావాలని నిర్ణయించడం. సంక్రాంతి తరువాత తాను జనంలోకి వస్తాను అని ప్రతీ బుధ,గురు వారాలు రెండు రోజుల పాటు జిల్లాలలోనే బస చేస్తాను అని ప్రతి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గంలోని పార్టీ క్యాడర్ ని పిలిచి వారి నుంచి గ్రౌండ్ లెవెల్ రియాల్టీస్ తెలుసుకుంటానని చెప్పడం. నిజానికి ఇదే వైసీపీకి కావాల్సింది. ఈ విషయం వల్లనే వైసీపీ ఓడింది. దానిని సరిచూసుకునే పనిలో వైసీపీ ఉంది. వైసీపీకి ప్రాబ్లం కూడా ఇదే. కానీ అతి మంచితనం అతి నిజాయతీ అని జగన్ చెబుతున్న దాని కంటే కూడా దీని వల్లనే పార్టీ ఓడింది అని అంతా విశ్లేషిస్తున్నారు. అందుకే జగన్ కూడా క్యాడర్ తో మమేకం అంటున్నారు. మొత్తానికి జగన్ కార్యకర్తల జపం చేస్తున్నారని ఇది మంచి కోసమే అని వైసీపీలో చర్చ అయితే సాగుతోంది.

# వరుసగా 11వ సారి.. కీలక వడ్డీరేట్లు యథాతథమే: ఆర్‌బీఐ




**ముంబయి,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం ప్రకటించారు. రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వ సారి కావడం గమనార్హం.

# అర్థమైందా రాజా



**విజయవాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ బాధ్యతలను అందుకోవడం ఆయనకు ఇది మూడోసారి. తొలి విడతలో 2014 నుంచి 2019 వరకు పూర్తికాలం పాటు ముఖ్యమంత్రిగా పని చేశారు. రెండో విడతలో అయిదు రోజులు మాత్రమే ఈ హోదాలో కొనసాగారు. ఇప్పుడు మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించారు. మహాయుతి కూటమి నేతలు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. ముంబై ఆజాద్ మైదాన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్ (ఉత్తరప్రదేశ్), భజన్ లాల్ శర్మ (రాజస్థాన్), మోహన్ యాదవ్ (మధ్యప్రదేశ్), విష్ణు దేవ్ సాయ్ (ఛత్తీస్‌గఢ్), ప్రమోద్ సావంత్ (గోవా), హిమంత బిశ్వ శర్మ (అస్సాం), మోహన్ చరణ్ మాఝీ (ఒడిశా), భూపేంద్ర పటేల్ (గుజరాత్), చంద్రబాబు నాయుడు (ఏపీ), నితీష్ కుమార్ (బిహార్), పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే దేవేంద్ర ఫడ్నవిస్‌ను తొలుత గవర్నర్ పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. అనంతరం ఫడ్నవిస్ నేరుగా మోదీ వద్దకు వెళ్లారు. శిరస్సు వంచి పాదనమస్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించారు మోదీ. చిరునవ్వుతో భుజం తట్టారు. ప్రమాణ స్వీకారోత్సవం ముగిసిన అనంతరం ప్రధాని మోదీ నేరుగా చంద్రబాబు, నితీష్ కుమార్ వద్దకు వెళ్లారు. వారికి షేక్ హ్యాండ్ ఇచ్చారు. కొన్ని నిమిషాల పాటు వారితో మాట్లాడారు. ఆ తరువాతే సొంత పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులను కలిశారాయన. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు, నితీష్ కుమార్ కీలకంగా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చు - సిసిఎల్ఎ జి.జయలక్ష్మి

- కవులూరులో రెవెన్యూ సదస్సుకు రైతుల స్పందన







**జి.కొండూరు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** రెవిన్యూ సదస్సులతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) జి.జయలక్ష్మి అన్నారు.ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద విజయవాడ ఆర్డిఒ కావూరి చైతన్య తో కలిసి రెవెన్యూ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రభుత్వమే ప్రజలవద్దకు వెళ్లి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు.ఈ సదస్సులు రాష్ట్రవ్యాప్తంగా 33 రోజుల పాటు జరుగుతాయన్నారు.ప్రతి కుటుంబానికీ భూమి అనేది ఒక భరోసా అని అన్నారు.వివిధ భూ సమస్యలతో వచ్చిన రైతులను కలిసి వారి సమస్యల ను అడిగి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను సూచించారు.రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సదస్సు వద్ద ఏర్పాటుచేసిన రికార్డుల ప్రత్యేక కౌంటర్లను పరిశీలించారు.ప్రత్యేక ప్రణా ళికతో భూ సమస్యల పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పరిష్కరించిన సమస్యలపైనా ప్రజాభిప్రాయాన్ని తీసుకోవడం జరుగుతుందన్నారు.సమష్టిగా సమస్యను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన పిటిషన్‌పై అధికారులు ఏరోజు క్షేత్రస్థాయిలో సందర్శిస్తారనే విషయాన్ని కూడా వెంటనే తెలియజేయ డం జరుగుతుందన్నారు. ఆర్ డి వొ చైతన్య మాట్లాడుతూ విస్తీర్ణంలో వ్యత్యాసం, మ్యుటేషన్, కోర్టుకేసులు ఇలా వివిధ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించడం జరుగు తుందన్నారు.ప్రజల భాగస్వా మ్యంతో భూ సమస్యలకు స్వస్తిపలికి గ్రామాలను భూ వివాద రహిత గ్రామా లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్ డి వొ చైతన్య రైతులకు కోరారు.మరోవైపు గ్రామ రెవెన్యూ సదస్సుకు రైతుల నుంచి మంచి స్పందన లభించింది. మొత్తం రైతుల నుంచి 36 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ వెల్లడించారు.ఈ సదస్సులో డి ఎస్ వొ ఎ.అప్పారావు, స్థానిక తహశీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ వి.గోపి, గ్రామ సర్పంచ్ కొండా మరియమ్మ, మండల సర్వేయర్ బసవరావు,తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది,గ్రామ రెవెన్యూ అధికారి లాజరు, విఆర్వోలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అధికారంతోనే ద్వారంపూడి దోపిడీ

● వైసీపీ దొంగలకు భరోసా కల్పించేందుకే జగన్ యాత్ర : కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** వైసీపీ ప్రభుత్వం అధికారంతో నే కాకినాడ కేంద్రంగా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అనేక దురాగతాలు పాల్పడ్డారని, త్వరలో అన్ని ఆధారాలతో ద్వారంపూడి దురాగతాలు బయటపెట్టడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు అన్నారు.జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పథకం ప్రకారమే అక్రమంగా రేషన్ బియ్యంను తరలించారని అన్నారు. ఈ రేషన్ బియ్యం అక్రమంగా తరలించడంలో ప్రధాన సూత్రధారిగా అప్పటి కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ఆయన కుటుంబ సభ్యులు ఉన్నారని లభించిన ఆధారాలను అధికారులకు అందించామన్నారు. వీరికి మాజీ సీఎం జగన్ సహకరించారని అన్నారు. ద్వారంపూడి ఎమ్మెల్యే, భాస్కర్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ గా, వీరభద్రారెడ్డి రాష్ట్ర రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఒక రేషన్ బియ్యం మాఫియా నిర్వహించారని ఆరోపణలు చేశారు. రేషన్ బియ్యం అందించే వాహనాలు ద్వారా వీటిని సేకరించి విదేశాలకు తరలించి అక్రమ వ్యాపారాలు చేశారని,ఎన్నో అక్రమాలు,అరాచకాలు చేశారన్నారు. అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. అతనిపై చర్యలు ఉంటాయన్నారు. మాజీ సీఎం జగన్ వైసీపీకి చెందిన దొంగలకు భరోసా, ధైర్యం చెప్పేందుకే యాత్ర చేస్తున్నారన్నారు. జగన్ చేసే యాత్ర తొలుత కాకినాడ నుంచే ప్రారంభిస్తే మాజీ ఎమ్మెల్యే చేసిన అక్రమాలు ఏమిటో బయటకు తెలుస్తాయన్నారు. నాడు బియ్యం వ్యాపారం చేసుకుంటాం మేము కింగులం అన్న ద్వారంపూడి ప్రస్తుతం మేము చాలా చిన్న వాళ్ళమంటూ చెప్పి తన బేలతనాన్ని బహిర్గతం చేసుకున్నారన్నారు. అక్రమాలకు వినియోగించుకున్న కాకినాడ పోర్టును తిరిగి కూటమి ప్రభుత్వం హయాంలో మంచి పేరు ప్రఖ్యాతలు నిలుపుతామని ఎమ్మెల్యే వనమాడి చెప్పారు.కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు ప్రభుత్వం కాదని నాటి వైసీపీ పాలనలో జరిగిన అన్యాయాలపై చర్యలు తీసుకుంటుంటే కక్ష సాధింపు అనడం సరికాదన్నారు. ఈ సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఒమ్మి బాలాజీ, నాయకులు తుమ్మల రమేష్,గదుల సాయిబాబా, బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలే ఈ దేశానికి శరణ్యం

● 68వ వర్ధంతి సభలో ఘన నివాళులు అర్పించిన మంత్రి సుభాస్ తండ్రి వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ ఆలోచన విధానాలే ఈ దేశానికి శరణ్యమని, ఆ మహనీయున్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. డాక్టర్. బి.ఆర్ .అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని రామచంద్రపురం స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,అట్టడుగు వర్గాల భాగ్య విధాత, యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రదాత ఐన భారతరత్న డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన గొప్ప మేధావి డాక్టర్. అంబేద్కర్ అని కొనియాడారు.ఆర్థిక వేత్తగా,న్యాయ కోవిదుడుగా,రాజ నీతిజ్ఞుడుగా, సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని, డా. బి.ఆర్.అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.అంటరాని తనం నిర్మూలన,సమ సమాజ స్థాపన, సమాజంలో అందరు సమానమే అనే నినాదంతో పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కీర్తించారు. ఆ మహనీయుని ఆదర్శాలు,ఆశయాలు మనం కొనసాగించాలని కోరారు. ఆయన బాటలో మనం నడవాలని, రాజ్యాంగంలో మనకోసం పొందుపరిచిన చట్టాలు, ప్రాథమిక హక్కులు, విధులు ప్రతి ఒక్కరూ తెలుసుకొని అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్త్రీలకు ఓటు హక్కు, కార్మిక చట్టాలు రూపకల్పన,ప్రాథమిక హక్కులు,చదువు యొక్క ప్రాముఖ్యతను, ఆవశ్యకతను దేశాలకు చాటి చెప్పిన అపర మేధావిగా ప్రపంచ దేశాలు గుర్తించయన్నారు. ముఖ్యంగా నేటి యువత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని, చదువు ప్రాధాన్యతను గుర్తించి ఆ మహనీయుని బాటలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆతుకూరి వారి వివాహ రిసెప్షన్



**గుంటూరు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ గుంటూరు అధ్యక్షులు డాక్టర్ ఆతుకూరి ఆంజనేయులు మనుమడు శ్రీ నరసింహారావు - శ్రీమతి నాగరాజ కుమారి దంపతుల ఏకైక పుత్రుడు చి. మణికంఠ..... తెనాలి వాస్తవ్యులు విశ్రాంత న్యాయమూర్తి శ్రీ గ్రంధి గోపాలకృష్ణమూర్తి సోదరుడు శ్రీ చంద్రమౌళేశ్వర రావు శ్రీమతి పూర్ణ కుమారి దంపతుల జ్యేష్ట పుత్రిక చి. ల. సౌ మౌనికల వివాహ రిసెప్షన్ శుక్రవారం ఉదయం ఎంతో ఘనంగా జరిగింది. వివిధ రంగాల ప్రముఖులు రాజకీయ పక్షాల నేతలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# డాక్టర్ బాబు సాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి



**గన్నవరం,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దండు వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో స్థానిక తీన్ మూర్తి చౌక్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అమర్తల సోమేశ్వర రావు, రామకురి ప్రకాశ రావు, లోకం వెను బాబు, గారపాటి రవి, రమిసెట్టీ విమల్ కుమార్, ఏం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొమ్మని కవిత, నిదమర్తి బుజ్జా రావు తదితరులు పాల్గొన్నారు.

# 2024 - 2025 ఆర్థిక సంవత్సరంకు గాను రెండవ విడత నాలుగు నెలల బోనస్ పంపిణీ



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ క్లస్టర్ లోని ఆఫీసు నందు 2024 - 2025 ఆర్థిక సంవత్సరంకు గాను రెండవ విడత నాలుగు నెలల బోనస్ 1,63,00,000 రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు చేతుల మీదగా అందజేయడం జరిగింది . హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలో 4,85,540 రూపాయలతో పల్లెర్లమూడి ప్రథమ స్థానంలో, 3,70,070 రూపాయలతో గోగులంపాడు రెండవ స్థానంలో, 3,27,310 రూపాయలతో అక్కిరెడ్డిగూడెం మూడవ స్థానంలో ఉన్నది. ఈ కార్యక్రమంలో యూనియన్ ట్రస్ట్ డైరెక్టర్ పిన్నమనేని లక్ష్మీ ప్రసాద్, ఆరుగొలను సంఘ అధ్యక్షులు వీరం రాంబాబు, మర్రిబందం సంఘ అధ్యక్షులు జక్కుల ధనుంజయరావు, దోసపాడు సంఘ అధ్యక్షులు మొవ్వ వెంకట సత్యన్నారాయణ, బొమ్ములూరు సంఘ అధ్యక్షులు కత్తుల జయరాజు, కోడూరుపాడు సంఘ అధ్యక్షులు కళ్ళే వెంకటేశ్వరరావు, బాపులపాడు సంఘ అధ్యక్షులు కొల్లి వెంకట్రావు, మీర్జాపురం సంఘ అధ్యక్షులు పామర్తి సత్యన్నారాయణ, కొత్తపల్లి సంఘ అధ్యక్షులు, మేనేజర్ మాగంటి హరిబాబు, సూపర్ వైజర్లు, వేతన కార్యదర్శి లు పాల్గొన్నారు. బుడమేరు వరద ముంపునకు గురై నష్టాలలో ఉన్న రైతులకు రేటు పెంచి, బోనస్ లను ఇచ్చినందుకు గాను చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు కి సంఘ అధ్యక్షులు, వేతన కార్యదర్శిలు, పాడి రైతులు అభినందనలు తెలియజేశారు .

# ప్రాథమిక శస్త్ర చికిత్స అంశాలపై శిక్షణ





**కాకినాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ప్రాథమిక శస్త్ర చికిత్స అంశాలపై ఆరోగ్య నిపుణులకు శిక్షణ ఇచ్చేందుకు అధునాతన వసతులతో కూడిన ప్రత్యేక బస్సు రంగరాయ వైద్య కళాశాలకు వచ్చింది. రంగరాయ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య విద్యను బోధిస్తున్న సిబ్బంది పర్యవేక్షణలో,పీజీలు,వైద్య విద్యార్థులకు ఈ బస్సులో శిక్షణ ఇవ్వనున్నారు.ఈ బస్సు లో రకరకాల కుట్లకు సంబందించిన శిక్షణ, లాపరోస్కోపిక్ ఆపరేషన్ లకు సంబంధించిన శిక్షణ, పేగుల ఆపరేషన్ లో ఉపయోగించే స్టాప్లర్ లు అనే ప్రత్యేక పరికరాలకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఆసుపత్రి పర్యవేక్షణ వైద్యాధికారి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, మరియు కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా.శశి ఆరంభించారు. ఈ 6 ,7 వ తేదీలలో బస్సు రంగరాయ వైద్య కళాశాల ఆవరణలో ఉండనున్నదని , సాధారణ, లాపరోస్కోపిక్, గైనకాలజి, యురాలాజీ, పిడియాట్రిక్స్ శస్త్ర చికిత్స,ఈ అవకాశాన్ని వైద్య విద్యార్థులు పీజీలు,జూనియర్ వైద్యుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,శస్త్ర చికిత్స విభాగాధిపతి డా.ఎన్.శ్రీనివాస రావు, శస్త్ర చికిత్స విభాగానికి చెందిన శస్త్రచికిత్స నిపుణులు,ప్రొఫెసర్లు డాక్టర్.నరేష్ కుమార్, డాక్టర్.ఎం.శైలజ రాణి, డాక్టర్ మైధిలి, డాక్టర్ కె.శైలజ , డాక్టర్.రజిని,క్యాన్సర్ విభాగాధిపతి డాక్టర్.సమంత్, పీజీ వైద్యులు అధికారులు పాల్గొన్నారు.

# నేటితో ముగిసిన దీక్ష స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం....





**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో శ్రీ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో 41 రోజుల పాటు దీక్షా స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, గత పది సంవత్సరములుగా దాతల సహకారంతో ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలియపరిచారు, ఈరోజుతో ఈ దివ్యమైన కార్యక్రమం ముగిసినది అని కమిటీ సభ్యులు తెలియపరిచారు, శుక్రవారం దీక్షా స్వాములకు వత్సవాయి మండలం వేమవరం గ్రామానికి చెందిన మాదల శ్రీనివాసరావు స్వాముల అన్న దానానికి దాతగా నిలిచారు, ప్రతి సంవత్సరం ఇంత దివ్యమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందని దీనికి సహకరించిన దాతలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కమిటీ సభ్యులు తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు వాసిరెడ్డి బెనర్జీ, గింజుపల్లి వెంకటేశ్వరరావు, కొమరగిరి. రఘు రామారావు, చుంచు బెనర్జీ, రేగండ్ల రవి, గజ్జి కృష్ణమూర్తి,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెగా పిటిఎం ను విజయవంతం చేయాలి

● ఎంఇఓ 1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం



**విజయవాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ఈనెల 7వ తేదీన అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం విజయవంతం చేయాలని, పండగ వాతావరణంలో నిర్వహించాలని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి, ఎంఈఓ 1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం పిలుపునిచ్చారు. శుక్ర వారం ఆయన విలేఖరులతో మాట్లడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగు అనే ప్రభుత్వ ఆలోచనతో విద్యా శాఖలో మొట్టమొదటిసారిగా ప్రతి పాఠశాలలో పండగ వాతావరణంలో జరిగే ఈ సమావేశం ఘనంగా నిర్వహించాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో విద్యార్థుల ప్రగతి, వారి ఆసక్తులు అభిరుచులు తదితర అంశాలపై ఉపాధ్యాయులు వివరించాలన్నారు. అదేవిధంగా తల్లులకు రంగోలి పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ తదితర పోటీలు, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ జరిగే సమావేశం శుభదిన భోజన కార్యక్రమంతో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో వారుంటున్న ప్రాంతంలోని స్థానిక పాఠశాలల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన మహా మనిషి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్



**కంచికచర్ల,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కంచికచర్ల చెవిటికల్లు సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మందా వజ్రయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మందా వజ్రయ్య మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని,భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని,రాజ్యాంగ శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, భారతరత్న, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీ లేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని ఆయన సమర్థించాడు. అంటరానివారుగా భావిస్తున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజం బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొట్టారు రవిబాబు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,సూదుల పూర్ణ, నారిశెట్టి శ్రీనివాసరావు, గోగినేని వెంకటేశ్వరరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై దాడి చేసిన వారిని శిక్షించేందుకు. కఠినమైన చట్టాలు రావాలి

● డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు. రాష్ట్ర అధ్యక్షులు డా డి శ్రీను



**విజయవాడ సెంట్రల్,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయులపై దాడి చేసిన వారిని. కఠినంగా శిక్షించే విధంగా ప్రభుత్వాలు తక్షణమే చట్టం రూపొందించాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా శ్రీను అన్నారు. రాయచోటిలో ఉపాధ్యాయుడి హత్య రామభద్రపురంలో ఉపాధ్యాయుడు పై మరణాయుధాలతో హత్యాయత్నం వంటి ఘటనలు. పునరావృతం కాకుండా. కఠినమైన చర్యలను తీసుకోవాలని డెమోక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను అన్నారు. నేడు విజయవాడలో రాష్ట్ర కార్యాలయం జరిగిన ఒక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ దేశ భవిష్యత్తు జాతి నిర్మాణం తరగతి గదులలో తీర్చిదిద్దే ఉపాధ్యాయుడిని తరగతి గదిలోనే హత్య చేసిన అరాచక మూకల అమానవీయ కిరాతక చర్యలను ఖండిస్తున్నామని.. హొమ్ మంత్రి గారు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వెంకటేశ్వర రావు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు మర్రి ప్రభాకర్ పి నాగరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ అచ్చన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష అంటరానితనంలను ఖండించిన మహోన్నతుడు మన బిఆర్ అంబేద్కర్



**విస్సన్నపేట,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** కుల వివక్ష అంటరానితనం వ్యతిరేకతకు నడుము కట్టిన చురుకైన ఉద్యమాన్ని ప్రారంభించాలని మొట్టమొదట నిర్ణయించిన మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బహుజన దళిత ఐక్యవేదిక నిర్వాహకులు అన్నారు. భారతదేశంలో ఉపాధి పుట్టుకతోనే స్థిరపడుతుందని ఫలితంగా ఇతర రంగాలలో కార్మికుల కదలిక తగ్గిపోతుందని ఇది భారతదేశ ఆర్థిక అభివృద్ధిని మరింత ప్రభావితం చేస్తుందని ముందస్తుగా అంచనా వేసి మొట్టమొదటిగా చెప్పిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14,18 91 సంవత్సరంలో జన్మించారని న్యూఢిల్లీలో ఆయన డిసెంబర్ 6,1956 సంవత్సరంలో పరమపదించినట్లుగా వారు తెలియజేశారు. యూనివర్సిటీ ఆఫ్ ముంబై బిఏఎంఏ, కొలంబియా విశ్వవిద్యాలయం ఎంఏపిహెచ్డీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఎమ్మెస్సీ డిఎస్సీ, గ్రీస్ ఇన్ బారిష్టర్ ఎట్ లా తదితర విద్యను అభ్యసించి న్యాయ నిపుణుడిగా ఆర్థికవేత్తగా విద్యావేత్తగా రాజకీయ వేత్తగా వీటన్నిటిని మించి రాజ్యాంగ నిర్మాతగా చరిత్ర పుటలలో సువర్ణాక్షరాలతో ధృవతారగా లిఖించబడటం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన దళిత ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు కొండా రాజ్ కుమార్ మరియు సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

# చదువుల తల్లికి కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చేయూత



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ కు చెందిన కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో వెలగపూడి లక్ష్మీ గాయత్రి ఉన్నత విద్యకు 40,336/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా, వేమగిరి మండలం, ధవలేశ్వరం గ్రామానికి చెందిన వెలగపూడి లక్ష్మీ గాయత్రి తండ్రి (లేట్) బ్రహ్మాజీ శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ లో సీనియర్ ఇంటర్ బైపిసి చదువుతోంది. మొదటి సంవత్సరం 'ఎ' గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించింది. తండ్రి అకాలమరణం తల్లి డైలీ లేబర్ గా పనిచేస్తుంది అందువలన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆర్థిక సహాయం అందించవలసిందిగా సమితికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ 40,336 /- చెక్కును తల్లి సుబ్బలక్ష్మికి హనుమాన్ జంక్షన్ లో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సమితి గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ సమితి ద్వారా గత ఐదు సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ, పొట్లూరి శ్రీ సత్య ఫణీంద్ర కుమార్, పొట్లూరు బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ. తీరు కారణంగా రెవిన్యూ సమస్యలు ఎక్కువయ్యాయి : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్





**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను పరిష్కరించేందుకు రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన బాపులపాడు లో జరిగిన రెవిన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దీర్ఘకాలంగా పరిష్కారం కానీ భూసమస్యలను సమస్యలను సత్వర పరిష్కారం చూపే లక్ష్యంతో నిర్వహించటం గొప్ప విషయం అని అన్నారు. ప్రతి సమస్యకు రెవిన్యూ సదస్సుల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి బాపులపాడు తాసిల్దార్ వరికూటి నాగభూషణం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి డి. అరుణ, జన సేన గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, దయాల రాజేశ్వరరావు, ఆళ్ల వెంకట గోపాల కృష్ణ,. వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమా ప్రసాద్, ఎం డి ఓ కంబాల జోగేశ్వరరావు, తెలుగు దేశం టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, బాపులపాడు ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ, వీరమాచినేని సత్యప్రసాద్ , పుట్టా సురేష్ , వడ్డిల్లి లక్ష్మీ, వడ్డి నాగేశ్వరరావు, బాపులపాడు ఇఓ శేషపు పూర్ణేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**జి.కొండూరు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ పూలమాలలు వేసి నివా ళులర్పించారు.కార్యక్రమంలో ఈవోపి ఆర్ అండ్ ఆర్ డి కె.శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బత్తిని వరుణ్ గౌడ్



**వలిగొండ:డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**మండల కేంద్రం చెందిన బత్తిని వరుణ్ గౌడ్, గత రెండు నెలల కింద జరిగినటువంటి యువజన కాంగ్రెస్ ఎన్నికలలో యాదాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ గతంలో కూడా యువజన కాంగ్రెస్ లో మండల స్థాయి నియోజకవర్గస్థాయి అలాగే జిల్లా స్థాయిలో పనిచేసి తన ప్రతిభను చాటుకున్నాడు రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ప్రజలకు చేరే విధంగా వారధి లాగా పనిచేస్తానని యువత కోసం విద్యార్థుల కోసం వారికి న్యాయం చేస్తానని తెలిపారు.తనకు ఓటు వేసి గెలిపించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## డాక్టర్ అంబేద్కర్ కష్టపడి ఎదిగిన విధానం యువతకు ఆదర్శనీయం - కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 6 (వార్తాప్రభ):**బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ లో గల అంబేద్కర్ కూడలి నందు గల అంబేద్కర్ విగ్రహానికి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ హామీ పటేల్ మాట్లాడుతూ,స్వశక్తితో ఎదిగిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగ ప్రదాత అని, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచి వారి అభ్యున్నతి కొరకు అహర్నిశలు కష్టపడిన మహోన్నతుడని పేర్కొన్నారు. ఆ మహనీయుడు కష్టపడి, ఎదిగిన తీరు ఎంతోమంది యువతకు ఆదర్శంమని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటుగా స్థానిక సీనియర్ నాయకులు నందు,సిద్దిక్ నగర్ బస్తీ అధ్యక్షులు కే బసవరాజు,లక్ష్మి బాయ్, విజయ్,వినోద్ యాదవ్,యం శ్రీను,రవి,సదర్ సాయి,సదర్ రాము,గణపతి,బుడుగు తిరుపతి రెడ్డి,పెద్ద రవి,కే.రవి, బళ్ళు,రాజు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన

## మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్



**కీసర, దమ్మాయిగూడ, డిసెంబర్, 06:( వార్తా ప్రభ)** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఈగ శ్వేతా ముదిరాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ సాహెబ్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధనకై పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి కే కాలనీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సత్యనారాయణ, సైరా బాను, భారతి, సులోచన గౌడ్, రమణాదేవి సౌందర్య స్వప్న, రుబీనా, ఆలియా నరసమ్మ వసంత, రేష్మ, రాణి, నాగమణి, శాంతి, పేరమ్మ, సుమలత, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని రుక్మిణి ఎస్టేట్లో, శంకర్రావు గురుస్వామి, ప్రవీణ్ గురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి శ్రీ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ,శ్రీ అయ్యప్ప స్వామి ప్రజలందరిని చల్లగా చూడాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో బాబు గురుస్వామి, గజపతి గురుస్వామి, దుర్గారావు గురుస్వామి,పవన్ స్వామి, సూరి స్వామి, డాక్టర్ అరుణ్ కుమార్ స్వామి, మనీష్ స్వామి, అంజిస్వామి, రితిక్ స్వామి, ఆకాష్ స్వామి, టింకు స్వామి, చక్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘనంగా పూలమాలలతో నివాళులు
- షాద్ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అఖిలభారత యాదవ మహాసభ నాయకులు



**షాద్ నగర్, డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**భారత దేశంలో పాలన వ్యవస్థ సరైన పద్ధతిలో నడవాలంటే పునాదుల లాంటి అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అనుసరించాల్సిందేనని,బడుగు బలహీనవర్గాలకు సమానమైన హక్కులు సమకూర్చి, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, వారి అడుగుజాడల్లో నడిచి, వారి ఆశయాలు నెరవేరుస్తామన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వల్ల అన్ని సామాజిక వర్గాలకు కావలసిన హక్కులు విలువలు దక్కుతున్నాయి అని, అంబేద్కర్ యొక్క స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అంతర్జాతీయ సేవా రత్న వార్డు గ్రహీత, అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్,షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు పద్మారం వెంకటేష్ యాదవ్, నందిగామ మండల అధ్యక్షుడు తుమ్మల జగన్ యాదవ్, కాగుల పరంధాములు యాదవ్, చంద్రయ్య యాదవ్ సిద్దు యాదవ్, కమలేష్ యాదవ్ తదితరులు పాల్గొని అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

# సుజాతనగర్ లో అంబేద్కర్ 68వ వర్ధంతి

**ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ నగర్ వాసులు ముఖ్య అతిథులుగా ఎస్సై మాలోత్ రమాదేవి -మాజీ జిఎం ఆనందరావు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా సుజాతనగర్ లోని ఆయన విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ వాసుల ఘనంగా నిర్వహించారు "ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుజాతనగర్ ఎస్సై మాలోత్ రమాదేవి ,సింగరేణి మాజీ జిఎం ఆనంద్ రావు పాల్గొన్నారు" పలువురు అతిథులు అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పీడిత ప్రజల కోసం ఎంతో త్యాగం చేశారని ,అనేక హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచి అందరికీ సమాన న్యాయం చేశారని ,అందరం వారి అడుగుజాడల్లో నడవాలని, ఈరోజు ఉద్యోగాలలో కొనసాగుతున్నమంటే రాజ్యాంగఫలమేనని అన్నారు" అనంతరం పలు పార్టీల రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యవాదులు అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ "అంబేద్కర్ తన అపారమేదస్సుతో ఓటు హక్కు కల్పించారని" దానివలన ఎవరైనా సరే వార్డు మెంబర్ నుండి పై స్థాయి ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు అంటే ఆయన చలవేనని ఆయన మన మనందరి అభ్యున్నతి కోసం తన కుటుంబాన్ని త్యాగం చేశారని "నేటికీ దళితులపై పేదవర్గాలపై ఆధిపత్యదారుల దాడులు జరుగుతూనే ఉన్నాయని" వాటి నిర్మూలన కోసం సమాజమంతా కలిసి పోరాడాలని అన్నారు" ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సిపిఐ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు బొడ్డు కేశవరావు , సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# సుజాతనగర్ లో అంబేద్కర్ 68వ వర్ధంతి

**ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ నగర్ వాసులు ముఖ్య అతిథులుగా ఎస్సై మాలోత్ రమాదేవి -మాజీ జిఎం ఆనందరావు**



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా సుజాతనగర్ లోని ఆయన విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ వాసుల ఘనంగా నిర్వహించారు "ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుజాతనగర్ ఎస్సై మాలోత్ రమాదేవి ,సింగరేణి మాజీ జిఎం ఆనంద్ రావు పాల్గొన్నారు" పలువురు అతిథులు అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పీడిత ప్రజల కోసం ఎంతో త్యాగం చేశారని ,అనేక హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచి అందరికీ సమాన న్యాయం చేశారని ,అందరం వారి అడుగుజాడల్లో నడవాలని, ఈరోజు ఉద్యోగాలలో కొనసాగుతున్నమంటే రాజ్యాంగఫలమేనని అన్నారు" అనంతరం పలు పార్టీల రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యవాదులు అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ "అంబేద్కర్ తన అపారమేదస్సుతో ఓటు హక్కు కల్పించారని" దానివలన ఎవరైనా సరే వార్డు మెంబర్ నుండి పై స్థాయి ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు అంటే ఆయన చలవేనని ఆయన మన మనందరి అభ్యున్నతి కోసం తన కుటుంబాన్ని త్యాగం చేశారని "నేటికీ దళితులపై పేదవర్గాలపై ఆధిపత్యదారుల దాడులు జరుగుతూనే ఉన్నాయని" వాటి నిర్మూలన కోసం సమాజమంతా కలిసి పోరాడాలని అన్నారు" ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సిపిఐ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు బొడ్డు కేశవరావు , సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్!!

**యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకోవాలి**

**ఎన్.ఎస్.యూ.ఐ. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ రాజ్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు ఎన్.ఎస్.యూ.ఐ. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ రాజ్. ఈ మేరకు శుక్రవారం డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు వర్కింగ్ ప్రెసిడెంట్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన మహా మేధావి అని ప్రశంసించారు. ప్రజల కోసం గొప్ప సంస్కరణలు తీసుకువచ్చిన మహానుభావులు అంబేద్కర్ అని, నేటితరం యువకులు, రాజకీయ నాయకులు ఆయన ఆశలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కోరారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించన -మేయర్ శాంతి కోటేష్ గౌడ్, -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**జవహర్ నగర్, డిసెంబర్,6:(వార్తా ప్రభ)**భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ బాలజీనగర్ లోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించిన జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి ఇచ్చిన రాజ్యాంగం పేదలకు బడుగు బలహీన వర్గాలకు తరగని ఆస్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, శారద మనోదర్ రెడ్డి, లావణ్య సతీష్ గౌడ్, కుతాడి సాయి, జమాల్ పూర్ నవీన్, ప్రేమల శ్రీనివాస్, మరియు బల్లి శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా కృషి చేయాలి"

- ఎమ్మెల్యే మందుల సామేల్





**అడ్డగూడూర్:డిసెంబర్ 6 (వార్తప్రభ)**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో సామాజిక అసమానతల నిర్మూలనకు డాక్టర్ .బి.ఆర్ అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేయటమే కాకుండా, అన్ని వర్గాల ప్రజల ఆత్మగౌరవం, సమానత్వం, స్వేచ్ఛ స్వాతంత్రం జీవించాలనే ఆలోచనతో రాజ్యాంగాన్ని రూపొందించాడని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు..భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం అడ్డగూడూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితమే రాజ్యాంగం ద్వారా భారత దేశ గొప్పతనాన్ని నలుదిశలా చాటి చెప్పిన మహా మనిషి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు . డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశాభివృద్ధికి ఎన్నో సలహాలు, సూచనలు అందించి దేశ ప్రగతికి దోహదపడిన ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, ఆయన ఆలోచనలు,ఆశయాల దిశగా ప్రజలందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామెల్ పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, పీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నిమ్మనగొట్టి జోజి, రిటైర్డ్ టీచర్ కూరాకుల యాదగిరి, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, గూడెపు పాండు, బైలికి వెంకన్న, సుక్క యాదగిరి, మందుల వెంకటేష్, మట్టిపల్లి గంగయ్య , యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల పవన్, దప్పు వెంకన్న , జలంధర్, బాలేంల మల్లేష్, బాలేంల సురేష్, జనార్ధన్, జీవన్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం!!

- సమాజ సేవలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలి
- బిఆర్ఎస్ నాయకులు కోలేటీ శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు బీఆర్ఎస్ నాయకులు కోలేటీ శ్రీనివాస్. ఈ మేరకు శుక్రవారం హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు రామగుండం శాఖలో తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.....సమాజ సేవలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలి అని సూచించారు. గొప్ప ఆలోచన చేసిన బ్యాంకు బృందాన్ని అభినందించారు. రెడ్ క్రాస్ సొసైటీ సేవలు మరువలేనివి అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది కుమారస్వామి, శ్రీనివాస్, సంజీవ్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్!!

- ప్రపంచ జ్ఞాని, న్యాయ కోవిదుడు అంబేద్కర్
- ఆర్జీవన్ పర్సనల్ డిజిఎం డి.కిరణ్ బాబు



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు సింగరేణి ఆర్జీవన్ పర్సనల్ డిజిఎం డి.కిరణ్ బాబు. ఈ మేరకు శుక్రవారం డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని సీతా నగర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు డిప్యూటీ జనరల్ మేనేజర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రపంచ జ్ఞాని, న్యాయ కోవిదుడు అంబేద్కర్ ఎన్నో కష్టాలు, అవమానాలను, అంటరానితనాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివారన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న అణగారిన వర్గాల కోసం రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి బాటలు వేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ మహానుభావుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడలలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు భానోత్ కర్ణ నాయక్, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## చంద్రబాబుపై విజయసాయిరెడ్డికి పెద్ద ప్లాన్సే ఉన్నాయా..?

తనపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేయడంపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. క్రిమినల్, లోఫర్, బ్రోకర్ అంటూ రెచ్చిపోయారు! సీఎం చంద్రబాబు, కేవీ రావు, నారా లోకేష్ లపై తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తే చంద్రబాబు జైలు పాలవ్వడం తథ్యం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. %అవును... ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు కాకినాడ పోర్టు వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. బియ్యం అక్రమ రవాణా, సీజ్ ది షిప్ దగ్గర మొదలైన వ్యవహారం ఇప్పుడు కాకినాడ పోర్టులో బెదిరించి షేర్లు తక్కువ రేటుకు రాయించుకున్నారంటూ సీఐడీకి ఫిర్యాదు చేసే వరకూ వెళ్లింది. ఇందులో భాగంగా... కాకినాడ పోర్టు యాజమాన్యాన్ని తమ బంధువులకు ఇప్పించుకునేందుకు విజయసాయిరెడ్డి తనను బెదిరించి షేర్లు తక్కువ రేట్లకు లాక్కున్నారంటూ మాజీ ఛైర్మన్ కేవీ రావు తాజాగా సీఐడీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సీఐడీ సాయిరెడ్డిపై లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసింది. దీనిపై సాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా అసలు ప్రభుత్వ రంగంలోని పోర్టు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ఎలా వెళ్లింది అంటూ... పుట్టుపూర్వోత్తరాలు బయటకు తీసే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ రంగంలోని పోర్టును చంద్రబాబు ప్రైవేటు పరం చేశారని.. మలేషియా ప్రధాని మహతీర్ మహమ్మద్ తనయుడు కొంటున్నారంటూ అప్పట్లో చంద్రబాబు చెప్పుకొచ్చారని అన్నారు.చివరికి ఆ ముసుగులో కేవీ రావుకు కాకినాడ పోర్టు కట్టబెట్టారన్నారు. కేవీ రావుని దొడ్డిదారిన సీఎండీ స్థానంలో కూర్చోబెట్టారని వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని చంద్రబాబు జేబు సంస్థ సీఐడీ ద్వారా కాకుండా సీబీఐ ద్వారా దర్యాప్తు జరపాలని సాయిరెడ్డి డిమాండ్ చేశారు. జగన్ పై కక్ష తీర్చుకోవాలనే ఇలాంటి అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు.ఈ నేపథ్యంలోనే... స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసులో 58 రోజుల పాటు చంద్రబాబు జైల్లో ఉన్నారని.. ఆయన ఓ క్రిమినల్ అంటూ సాయిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నిజంగా అన్యాయం జరిగితే నాలుగున్నరేళ్లుగా కేవీ రావు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.కేవీ రావు అనే వ్యక్తి చంద్రబాబు చెంచా అని.. సింగపూర్ లో ఉండి ప్రపంచవ్యాప్తంగా బ్రోకర్ పనులు చేసే వ్యక్తి అని తీవ్ర విమర్శలు గుప్పించారు. మరో నాలుగున్నరేళ్ళ చంద్రబాబు అధికారంలో ఉంటారని... తాము మళ్లీ అధికారంలోకి వస్తే చంద్రబాబు జైలు పాలవ్వడం తథ్యమని సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.చంద్రబాబుకి పాలన చేతకాదని.. లోకేష్ కూడా అడ్మినిస్ట్రేటర్ కాదని.. పనికి రాని మంత్రి అని.. తండ్రీ కొడుకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. అసలు తనకు లుక్ ఔట్ నోటీసులు ఇవ్వాల్సిన అవసరం ఏమిటని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.వాస్తవానికి గత ఎన్నికల్లో వైసీపీ 11 స్థానాలకే పరిమితం అయ్యే స్థాయిలో ఓటమి పాలవ్వడానికి గల కారణాల్లో చంద్రబాబుని అరెస్ట్ చేయడం ఒకటనే చర్చ బలంగా జరిగిన సంగతి తెలిసిందే. ఆ వయసులో చంద్రబాబును సెంట్రల్ జైలుకి పంపడం వైసీపీ సర్కార్ చేసుకున్న రాజకీయ ఆత్మహత్యా ప్రయత్నం అనే విశ్లేషణలూ తెరపైకి వచ్చాయి.అయితే... తాము మళ్లీ అధికారంలోకి వస్తే చంద్రబాబును అరెస్ట్ చేయడం కన్ ఫాం అంటూ సాయిరెడ్డి వ్యాఖ్యానించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే... గత ఎన్నికల్లో 11 ఎందుకు వచ్చాయో సాయిరెడ్డికి క్లారిటీ లేదా? అనే ప్రశ్నలు దర్శనమిస్తున్నాయి!

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**



**కనిగిరి డిసెంబర్ 6 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో శుక్రవారం సాయంత్రం రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పేదవాళ్లకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని, 11వ తేదీ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కనిగిరి ఉన్నారని తెలిపారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందిస్తున్నారని, కేఎంసి సెంటర్ ను పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టడం గర్వకారణమని, నాగుల చెరువులో నీరు చేరడం చాలా గొప్ప విషయం అన్నారు. కొండపై నుంచి వచ్చే వాగులన్నీ కలిపి నాగుల చెరువుకు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఓవీ రోడ్డు గురించి అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని, రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, రాబోయే మూడు నాలుగు నెలల్లో ఓవీ రోడ్డు పనుల నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, త్వరలో ట్రిబుల్ ఐటీ నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని, రిలయన్స్ గ్యాస్ ను అంబానీ జన్మదిన సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టడానికి కృషి చేస్తున్నామని, డయాలసిస్ యూనిట్ ను రెండు షిఫ్టులలో చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, నవోదయ స్కూల్ ఏర్పాటుకు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డితో కలిసి కృషి చేస్తున్నామని, బైపాస్ రోడ్డు మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా కార్యాచరణ జరుగుతుందని, సభ్యత్వ నమోదులో 70 వేలు చేరుకొని రాష్ట్రం లోనే టాప్ టెన్ లో ఉన్నామని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు.

## సూక్తుల సమాహారము

వీడితే సంశయాలు
బాగుపడును కుటుంబాలు
చూపితే అనురాగాలు
గట్టిపడును బంధాలు
గౌరవిస్తే నమ్మకాలు
వృద్ధియగును గౌరవము
ఉట్టిపడును సంస్కారము
బలపడును సామరస్యము
సాధిస్తే విశ్వశాంతి
బ్రతుకుల్లో సంక్రాంతి
జగమంతా సంబరాలు
విరజిమ్మును నవకాంతి
మహాత్ముల సహవాసము
జీవితాన మధుమాసము
అగును భావి జీవితము



పరిమళించు పూలవనము

**-గద్వాల సోమన్న**

9966414580

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా ప్రజలందరూ కృషి చేయాలి

● **విజయవాడఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సామాజిక అసమానతల నిర్మూలనకు డాక్టర్ .బి.ఆర్ అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేయటమే కాకుండా, అన్ని వర్గాల ప్రజల ఆత్మగౌరవం, సమానత్వం, స్వేచ్ఛ స్వాతంత్రం జీవించాలనే ఆలోచనతో రాజ్యాంగాన్ని రూపొందించాడని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు..భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితమే రాజ్యాంగం ద్వారా భారత దేశ గొప్పతనాన్ని నలుదిశలా చాటి చెప్పిన మహా మనిషి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ నెల 13,14 వ తేదీల్లో పార్లమెంట్ లోక్ సభలో రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా చర్చ జరగనుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశాభివృద్ధికి ఎన్నో సలహాలు, సూచనలు అందించి దేశ ప్రగతికి దోహదపడిన ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, ఆయన ఆలోచనలు,ఆశయాల దిశగా ప్రజలందరూ కృషి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ వర్మ,4వ డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, విజయవాడ అర్బన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు జి.వి.నరసింహారావు, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శికొట్టేటి హనుమంతురావు , టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళిత రత్న), జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.కరీముల్లా, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్, తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరపల్లి ఆంజనేయులు, అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎమ్.డి.ఇర్ఫాన్ , వాసవీ క్లబ్ మోహన్ రావు, గౌడ సాధికార సంఘం జిల్లా అధ్యక్షులు పామర్తి కిషోర్ బాబు, 7వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ పటమట సతీష్, తూర్పు వాణిజ్య విభాగ జనరల్ సెక్రటరీ పెనుగొండ శ్రీనివాస్, టిడిపి నాయకుల డాక్టర్ సంకె విశ్వనాథం, అబీద్ హుస్సేన్, జై భీమ్ ఆర్మీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వి.నరసింహారావు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా బి ఆర్ అంబెడ్కర్ వర్ధంతి కార్యక్రమం

● **అంబెడ్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన మాజి మంత్రివర్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణ**







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతదేశ అభివృద్ధికి, మనుగడకు నాడు భారత రాజయంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ అని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు లేకుండా కక్షపూరితంగా కూటమి ప్రభుత్వం పరిపాలన చేస్తుందని ఈ సందర్భంగా వెలంపల్లి అన్నారు.అధికారంలోకి వచ్చి 6 నెలలు అవుతున్న అమ్మ ఒడి, రైతు భరోసా వంటి పథకాలు అమలు చేయకుండా అన్ని వర్గాల వారిని కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వెలంపల్లి ఆరోపించారు.కూటమి పరిపాలనలో ఆంధ్రరాష్ట్రం అభివృద్ధికి నోచుకోకుండా, సంక్షేమ పథకాల అమలుకు నోచుకోకుండా ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బి ఆర్ అంబెద్కర్ ఆశయాలు, ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లాలంటే కేవలం వైయస్ జగన్ మోహన్ రెడ్డి కే సాధ్యమని వెలంపల్లి అన్నారు. స్థానిక 55వ డివిజన్ లోని నైజంగేట్ సెంటర్ వద్ద గల బి ఆర్ అంబెద్కర్ విగ్రహం వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బి ఆర్ అంబెద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి బి ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. బి ఆర్ అంబెద్కర్ ఈ దేశానికీ అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 55 వ డివిజన్ లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబెద్కర్ వర్ధంతి కార్యక్రమం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరితో కలిసి నిర్వహించుకోవడం జరిగిందన్నారు. భారతదేశ అభివృద్ధికి, మనుగడకు నాడు భారత రాజయంగాన్ని రచించిన మహనీయుడు బి ఆర్ అంబెద్కరని కొనియాడారు. నేడు భారత దేశంలోని అన్ని ప్రతి రాష్ట్రంలో అంబెద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ముందుకు వెళ్తుంటే ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు లేకుండా కక్షపూరితంగానే కూటమి ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి కుటుంబం లో ఒక్కరికి అమ్మఒడి ఇచ్చేవారు కూటమి పార్టీలు ఎన్నికలలో కుటుంబంలో ప్రతి ఒక్కరికి అమ్మఒడి పథకం ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేపించుకొని అధికారంలోకి వచ్చి 6 నెలలు అవుతున్న అమ్మ ఒడి ఇవ్వకుండ ఈ సంవత్సరం అమ్మఒడి పథకం ఇవ్వకుండా విద్యార్థులను కుటమీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రైతు భరోసా పథకం పేరుతొ రైతులకు జగన్ మోహన్ రెడ్డి పదమూడున్నర వేలు ఇస్తే కూటమి పార్టీలు 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్న ఇంతవరకు రైతులకు డబ్బులు ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇటువంటి కూటమి పరిపాలనలో ఆంధ్రరాష్ట్రం అభివృద్ధికి నోచుకోకుండా, సంక్షేమ పథకాల అమలుకు నోచుకోకుండా ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బి ఆర్ అంబెద్కర్ ఆశయాలు, ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లాలంటే కేవలం వైయస్ జగన్ మోహన్ రెడ్డి కే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి పశ్చిమ కార్పొరేటర్లు బాలసాని మణెమ్మ, యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఎండీ ఇర్ఫాన్, బాపతి కోటి రెడ్డి, షేక్ హయత్ మాజీ చైర్మన్లు కర్నాటి రాంబాబు, మనోజ్ కొఠారి, మాజీ డైరెక్టర్ లు, ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు పొలిమెట్ల శరత్, ఎస్ సి సెల్ నాయకులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

**-వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహోన్నతమైన రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు దశ దిశ నిర్దేశించిన బాబా సాహెబ్ అంబేద్కర్ చిరస్మణీయులని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డితో కలిసి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బిఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని.. సమసమాజాన్ని నిర్మించడానికి జీవితకాలం కష్టపడ్డారని మల్లాది విష్ణు అన్నారు. కుల, మత, లింగ, ప్రాంత, భాష వివక్ష లేకుండా దేశ పౌరులందరికీ రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించారన్నారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదని.. కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నది ఆయన ప్రధాన ఆశయమన్నారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నత విలువలు కలిగి ఉందని కితాబిచ్చారు. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలకు ఆచరణ రూపం ఇస్తూ.. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగించారని మల్లాది విష్ణు చెప్పారు. విద్యా, వైద్యానికి పెద్ద పీట వేసి ఆ మహనీయుని ఆకాంక్షలను నెరవేర్చారని పేర్కొన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. దళితులపై దమనకాండ విపరీతంగా పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కక్ష సాధింపులతో ముందుకు వెళుతూ.. దళిత ప్రజాప్రతినిధులు, అధికారులను సైతం వేధిస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పూర్తిగా పక్కనపెట్టేశారని.. కక్షలు, ప్రతీకారాలతో దళిత హక్కులను హరిస్తున్నారని దుయ్యబట్టారు. శాసనసభ వేదికగా రూపొందించిన చట్టాలనే గౌరవించని పరిస్థితి చూస్తున్నామన్నారు. కనుక కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలందరితో కలిసికట్టుగా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకుని.. అద్భుత సమాజ నిర్మాణం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అలంపూర్ విజయ్, అక్బర్, తోపుల వరలక్ష్మి, పేరం త్రివేణిరెడ్డి, మేడేపల్లి ఝాన్సీ, యక్కల మారుతి, వెంకటేశ్వరమ్మ, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 47 వ,డివిజనులో కూరాకుల నాగ ఆధ్వర్యంలో అంబెడ్కర్ కి ఘన నివాళులు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతినీ పురస్కరించుకొని స్థానిక 47వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం కేటీ రోడ్ కొవ్వూరు బిల్డింగ్స్ నందు పార్టీ డివిజన్ అధ్యక్షులు కూరాకుల నాగ ఆధ్వర్యంలోలి అంబేద్కర్ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దేరంగుల రమణ మరియు రాష్ట్ర వైసిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల కమలాకర్ నాయకులతో కలిసి ఆ మహనీయుని అందించిన సేవలు స్మరించుకుంటూ ఘనా నివాళులు అర్పించారు. అనంతరం నాగ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసి.. సమానత్వం, సామరస్యం మరియు సామాజిక న్యాయం కోసం సాటిలేని కృషి చేసిన మహానుభావుడు అన్ని కులాల మతాల జాతుల వారి అభ్యున్నతికి వారి రిజర్వేషన్ల అమలుకై కృషి చేసి ముఖ్యంగా దళితుల హక్కులపై పోరాడి విజయం సాధించిన మహోన్నత వ్యక్తిభారత రాజ్యాంగ రూపకర్త,భారతరత్న,డాక్టర్.భీమ్ రావ్ అంబేద్కర్ ని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బోయళ్ళ.రాజేష్ గారు,ట్రేడ్ యూనియన్ నగర కార్యదర్శి సోమిశెట్టి.వెంకటేష్ ,ఎస్సీ నాయకులు రెడపొంగు.క్రాంతి కుమార్ గారు,మైనార్టీ సెల్ డివిజన్ నాయకులు షేక్.రషీద్ ,బాబు,ఈశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారయ్య కొట్టు సెంటర్ వద్ద డివైడర్ కు మధ్యలో నడక దారి ఇవ్వాలి

**48 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ విజ్ఞప్తితో డివైడర్ ను పరిశీలించిన టిడిపి నేత ఎంఎస్ బేగ్**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ స్థాయిలోనిస్థానిక 48వ డివిజన్ బంగారయ్య కొట్టు సెంటర్ వద్ద మెయిన్ రోడ్డుపై మధ్యలో ఉన్న డివైడర్ ను మూడు అడుగుల మేర ప్రజల రాకపోకలకు అనువుగా కటింగ్ చేయించాలని టిడిపి నాయకులు ఎంఎస్. బేగ్ నకు 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఒక వినతి పత్రం అందజేశారు. శుక్రవారం డివైడర్ ప్రాంతాన్ని ఎమ్మెస్ బేగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ బేగ్ తో పేరాబత్తుల రమణ మాట్లాడుతూ ఆ ప్రాంతంలో ప్రజలు మెయిన్ రోడ్డుని దాటేందుకు వీలుగా మూడు అడుగుల మేర మెట్టుతో కూడిన డివైడర్ కటింగును స్థానిక ప్రజలు కోరుతున్నారని చెప్పారు. రోడ్డుపై అవతల వైపున ఉన్న బస్ స్టాప్ నకు ప్రజల రాకపోకలకు వీలుగా ఈ సదుపాయం కల్పించాలని కోరారు. దీనిపై ఎంఎస్. బేగ్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఈ ప్రాంతంలో డివైడర్ కటింగ్ నకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సారిపల్లి రాధాకృష్ణ, బూర కనకారావు, 48వ డివిజన్ టిడిపి నాయకులు ఉప్పాడి రాము, ఎస్ కే. నాగూర్, పిల్లా వెంకన్న, చొక్కర అప్పారావు, ఎస్. కె . నూర్మి ,ఎస్ కే. సుభాని, వి. చిన్నా, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు అనుసరణీయం

**జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం నాయకురాలు తిరుపతి అనుష ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం చిట్టినగర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "అంబేద్కర్ భావజాలం ప్రతి పౌరుని ఆచరణలోకి రావాలి. సమానత్వం, సామాజిక న్యాయం వంటి మూలపునాణ్యాలపై ఆయన ఆశయాలను సాకారం చేయడమే అంబెద్కర్ కి ఇచ్చే నిజమైన గౌరవమని సృష్టిలో సూర్య, చంద్రులు ఉన్నన్ని నాళ్లు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రజల హృదయాల్లో శాశ్వతంగా, చిరస్థాయిగా ఉండిపోతారని అనూష అన్నారు. అంబేద్కర్ తన చిన్నతనం నుండి కుల వివక్ష, అంటరానితనం లాంటి ఎన్నో దురాగతాలను భరించి, భారత దేశంలో అత్యంత ఉన్నత స్థాయికి ఎదిగి, మహనీయుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో 48వ డివిజన్ అధ్యక్షులు వేమన నాగరాజు, 37వ డివిజన్ అధ్యక్షులు పోలిశెట్టి శివ, టీడీపీ నాయకులు బెవర సూర్యనారాయణ, జనసేన పార్టీ ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి తిరుపతి సురేష్, బావిశెట్టి శ్రీను, ఎండీ ఆయూజ్, దాసి రామ్మోహన్, కానాల వినోద్ కుమార్ అఖిల్, శ్రీనివాస్ నాయుడు, పైడి శ్రీను,రవి కుమార్, జవాది నాగరాజ్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 49 వ,డివిజన్ తెదేపా అధ్యక్షులు బడుగు వెంకన్న ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గం లో 49 వ డివిజన్ అధ్యక్షులు బడుగు వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం చిట్టినగర్ సెంటర్లో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. పేదలకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు రాష్ట్ర అధికార ప్రతినిధి కే నాగుల్ మీరా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు కొడవటి కంటి విక్టోరియా, ఆళ్ల బాలాజీ నాగబాబు , సాంబశివరావు, కొమ్మోజి కామాక్షి, గురు ప్రసాద్, డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లెంక శ్రీనివాసరావు, పల్లె పోగు ప్రసాద్, హరిబాబు, ముల్లపూడి ప్రకాష్, డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దోమకోటి శివ , పశ్చిమ నియోజకవర్గ ఎస్ సి సెల్ నాయకులు వివిధ డివిజన్ అధ్యక్షులు అనుబంధ సంఘ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# “ప్రభుత్వ పథకాలపై సాంస్కృతికకళాకారుల బృందం చే ప్రజలకు అవగాహన” బోనాల నరేందర్



**అడ్డగూడూర్: డిసెంబర్ 6 (వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో విజయోత్సవాలు -20 24 లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులచే ప్రజాపాలన కళాయాత్రచేపట్టడం జరిగింది ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి, గృహ జ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతురుణమాఫీ, ,పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లాలో అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం తమ ఆటపాటలతోని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులు, బోనాలు నరేందర్, మైసొల్ల సురేష్, యాట సంధ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## “యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా” మేకల పవన్



**అడ్డగూడూరు: డిసెంబర్ 6 (వార్త ప్రభ)** యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన మేకల పవన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికవడం జరిగింది. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ను మర్యాదపూర్వకంగా కలసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ మేకల పవన్ ను అభినందించి యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం పని చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మనగోటి జోజీ, టి పి సి సి రాష్ట్ర నాయకులు ఇటికల చిరంజీవి, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల సాగర్, మట్టి పెల్లి గంగయ్య బైలికి వెంకన్న, గూడెపు పాండు, రిటైర్డ్ టీచర్ కూరాకులయాదగిరి, బాలేంల సురేష్ ,బాలేంల జనార్ధన్,బాలేంల నరేష్, బాలేంల మహేందర్,మందుల సోమన్న,పోల్ పాక ఉపేందర్ ,బాలెంల జీవన్,ఉడుగు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలి.

### రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ ఆండ్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి డిసెంబర్ 6 గా (వార్తా ప్రభ)** అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు అన్నారు.కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం,మట్టగుంట గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.తదానంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి అంటరానితనం కుల వివక్షకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి, భారత స్వాతంత్రానంతరం రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మన్ వ్యవహరించి,వివిధ దేశాల రాజ్యాంగాన్ని పరిశీలించి భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ కీలకపాత్ర వహించారని తెలిపారు.దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుబడిన మహానేత,అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అండ్రాజు దుర్గారావు,తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు,మందపాటి పెంటయ్య,కొల్లాటి మాత్రాజు, తిరుమల శెట్టి మణిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపాలిటీని సుందరీకరిస్తాం

- స్థానిక మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా
- కొనుగోలు చేసిన నూతన వాహనాలను ప్రారంభించిన -ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ డిసెంబర్ 6 (వార్తా ప్రభ)**తొర్రూర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా సుందరీకరిస్తామని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారంస్థానిక మున్సిపల్ లోని 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కొనుగోలు చేసిన23 లక్షల 50 వేల నిధులతో రెండు ట్రాక్టర్లు, 14 లక్షల 44 నాలుగు వెయ్యిలతో కొనుగోలు చేసిన డోజర్,నూతన వాహనాలను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు పట్టణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ఏకైక లక్ష్యంగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పని చేస్తున్నారని, ఆమె తెలిపారు. దానిలో భాగంగానే తొర్రూర్ మున్సిపాలిటీనీ తెలంగాణ రాష్ట్రంలో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆమె గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం అవుతుందని ఆమె ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, ఏ ఈ రంజిత్ కుమార్ వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి, గజానంద్, తునం రోజా, బిజ్జలా మాధవి, కోఆప్షన్ సభ్యులు గుండాల ఏకాంత, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పుర ప్రముఖులు గుండాల నరసయ్య , నియోజకవర్గ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో తెలంగాణ కోల్ భవన్ ప్రారంభం!!

- రామగుండం ఎన్టీపీసీ 40 ఏళ్ల సువర్ణ, సుధీర్ఘ అధ్యాయం
- రాబోవు టెక్నాలజీ అంతా ఏఐ మయం
- ఎన్టిపిసి ఆపరేషన్స్ డైరెక్టర్ రవీంద్ర కుమార్



**పెద్దపల్లి/ ఎన్టీపిసి : డిసెంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్టీపీసీలో తెలంగాణ కోల్ భవన్ ప్రారంభం చేశారు ఆ సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ రవీంద్ర కుమార్. ఈ మేరకు శుక్రవారం రామగుండం, జ్యోతి నగర్ ఎన్టిపిసి సందర్శించిన ఆపరేషన్ డైరెక్టర్ తన స్వహస్తాలతో కోల్ భవన్, హెరిటేజ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రామగుండం ఎన్టీపీసీ 40 ఏళ్ల సువర్ణ, సుధీర్గ అధ్యాయం అని అన్నారు. రాబోవు టెక్నాలజీ అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మయం ( ఏఐ ) అని తెలిపారు. అనంతరం యంగ్ ఎగ్జిక్యూటివ్స్, యూనియన్ అసోసియేషన్ డైరెక్టర్లతో ఇంటరాక్షన్ సమావేశం నిర్వహించారు. పరస్పర చర్చల సమయంలో ఎన్టిపిసి విజయాలను, ఏ ఏ యొక్క ప్రాముఖ్యతను “హై లైట్” చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పాండు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏకే మనోహర్, వివిధ విభాగాల జీఎంలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## మనో వికాస్ పాఠశాలలో పండ్ల పంపిణీ.

**మంద మర్రి డిసెంబర్ 06 (వార్తాప్రభ ప్రతినిధి)** అంబేద్కర్ 63వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాలలోని విద్యార్థులకు మందమర్రి పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆర్.ఎం.పి పి.ఎం.పి లా ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పట్టణ ఆర్ఎంపి పిఎంపి ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఆయనను స్మరించుకుంటూ ఆయనను ఆశయాలను కొనసాగిద్దామని పేర్కొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తిదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శాసనసభ్యులు -శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**జగ్గయ్యపేట డిసెంబర్ 6 (వార్తప్రభ)**భారత రాజ్యాంగ నిర్మాత డా”బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు జగ్గయ్యపేట పట్టణంలో సత్యనారాయణ పురం బజార్లో సాయిబాబా గుడి సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఉ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పిగా ,ప్రజాస్వామ్య పరిరక్షకునిగా,సంఘసంస్కర్తగా ,న్యాయ శాస్త్రవేత్తగా కీర్తి గాంచిన మహామేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఎనలేని సేవలందించారని తెలిపారు.బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారన్నారు. భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారు.సమ సమాజ స్థాపన కోసం సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని అన్నారు.ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎండోమెంట్ భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

### ల్యాండ్ టైటిల్ రద్దు తో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

### శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట డిసెంబర్ 6 (వార్తప్రభ)**మండలం, తక్కెళ్ళపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, భూములు, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ మరియు విపత్తుల నిర్వహణ అధికారి ఆర్పి సిసోడియా , ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఎండోమెంట్ భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.కొన్ని సర్వే నెంబర్లు పొరపాటుగా ఎండోమెంట్ భూములు లో చేరినట్లు స్థానికులు తెలుపుతున్నారన్నారు. దీనిపై సమగ్ర రికార్డుల పరిశీలన అధికారులు చేస్తున్నట్లు తెలిపారు. పొరపాటు జరిగితే వాటిని తొలగించేందుకు దేవాలయ శాఖ రెవెన్యూ కోర్టు తీర్పులు పరిశీలించి సరి చేయడం జరుగుతుందన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూటమి ప్రభుత్వం రద్దు చేసిన విషయాన్ని తెలియజేశారు. లింకు డాక్యుమెంట్ల ఆధారంగా ఆ భూములు ఎంతకాలం నుండి ఎంత విస్తీర్ణంలో కలిగి ఉన్నాయి అన్న విషయం స్పష్టమవుతుందన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ప్రజల అందరి ఆశలు, ఆకాంక్షల మేరకు ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఇది. ప్రజలు ఏ మంచి కోరుకుని ఆశీర్వదించారో, దానిని నెరవేర్చేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనుక్షణం ప్రజల మంచి కోసం, అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం, రక్షణ కోసం శ్రమిస్తుంది అన్నారు. సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత చేపట్టిందన్నారు. అందులో భాగంగానే గత ప్రభుత్వం ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను కూటమీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతోనే రద్దు చేసిందన్నారు. మీ భూమి, మీ హక్కు నినాదంతో భూముల రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్(ప్రొహిబిషన్) యాక్ట్ 2024 ను ప్రవేశపెట్టిందన్నారు. దీనికి కొనసాగింపుగా ఈనెల 6 వ తేదీ నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో 33 రోజులు పాటు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు అన్నారు. ప్రజలకు భూమితో ఉండే అనుబంధం విడదీయరానిదని అన్నారు. ప్రతి కుటుంబానికి భూమి అనేది ఒక భరోసా, వారి బిడ్డల భవిష్యత్తుకు ప్రధాన ఆసరా, అందుకే ప్రతి ఒక్కరూ భూమిని ప్రాణంగా చూసుకుంటారన్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో భూ కబ్జాలు, రికార్డుల మార్పు, రీసర్వే అంటూ కష్టాలు తెచ్చిపెట్టిందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర శోభ అనుభవిస్తున్నారన్నారు. ఎన్నడూ లేనట్టుగా సృష్టించిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ తలపెట్టారన్నారు. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు.ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాలని దీని యొక్క ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచి కసుకుర్తి శ్రీనివాసరావు,కొఠారు సత్యనారాయణ ప్రసాద్, కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కానూరి కిషోర్ , కళ్యాణం సూర్యప్రకాశ్ మరియు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 1. గ్రాం గోల్డ్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట డిసెంబర్ 6 (వార్తప్రభ)**పట్టణం కమలహాలు సెంటర్ నందు కోటి జిమ్ము కింద జగ్గయ్యపేట పట్టణం దుర్గాపురంనకు చెందిన మేడం ఉదయభాస్కర్ కి చెందిన 1. గ్రామ్ గోల్డ్ షాపును రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పేరం సైదేశ్వర రావు, నకిరకంటి వెంకట్, వేదులాపురి సైదా, సూర సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మతవాదుల చర్యలు భారత రాజ్యాంగ ధర్మశాస్త్రానికి గొడ్డలిపెట్టు

### -ఎం.డి. పాషామియా, టీ.కాలేశా



**జవహర్ నగర్, డిసెంబర్, 06:( వార్తా ప్రభ)**జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎం.డి.పాషామియా అధ్యక్షతన జరిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతి.ఆర్థిక, రాజకీయ, సాంఘీక సమాన, సమగ్ర అభివృద్ధి కలిగిన సమాఖ్య స్వభావాన్ని నెలకొల్పాలని కోరిన ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ మతవాదుల దుశ్చర్యలో నేల కూలిన అయోధ్య బాబ్రీ మజీద్ ఘటన జరిగి, నేటికి 32 సంవత్సరాలని, అదే సంస్కృతి నేడు దేశావ్యాప్తంగా ఇతర మైనార్టీ మత క్రైస్తవ చర్చీలు, జైను, సిక్కు, తధితర ప్రార్థన దేవాలయలపై కూడ జరుగుతున్న నేపథ్యంలో మత వాదులు చేపట్టే అన్నిరకాల అమానవీయ చర్యలను తీవ్రంగా ఖండించి, ఈదేశ రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి భారత పౌరుడు, పౌరురాలు ప్రతిన భూనాల్సిన సమయం ఆసన్న మయిందని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఎం.డి.పాషామియా అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతిని పురస్కరించుకుని 2024, డిసెంబర్-6, శుక్రవారం రోజున స్థానిక మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల చెన్నాపుర్-దేవేందర్ నగర్ లో ముస్లిం కమిటీ సమావేశం జరిగింది. ఎం.డి.పాషామియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అథిదిగా విచ్చేసిన ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ ప్రసంగిస్తూ మత ఆవేశం తలకు ఎక్కించుకున్న వాళ్ళు ముస్లిం లైన, క్రైస్తవులైన, హిందువులైన లేదా ఇతర మత వాదులు ఎవరి మాట వినరని, మతభూతం వారిని బలహీనులుగా మార్చి, వారిచేత ఈ అమానుషమైన దుశ్చర్యలకు ఉసిగొల్పేల చేస్తున్నదని అన్నారు. ఇలాంటి ఉన్మాదులు జరిపే విలయతాండవం వలన ఈదేశపు రాజ్యాంగ ధర్మశాస్త్రానికి గొడ్డలిపెట్టు అని పేర్కొన్నారు. ఆర్థిక, రాజకీయ, సాంఘీకంగా సమాన, సమగ్రఅభివృద్ధితో పాటు సమాఖ్య స్వభావాన్ని కాలరాచే రాజ్యాధినేతలు ఉన్నంత కాలం సామూహిక విధ్వాంసాలు, హత్యలు, అత్యాచారాలతో ప్రజల మౌళిక సమస్యలను పక్కదారి పట్టిస్తునే ఉంటారని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా భావితరాల వారి ప్రయోజన నిమిత్తం పాలనలో ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం, సంపదలో న్యాయబద్ధమైన వాటా, అధికార వికేంద్రీకరణ అనే ప్రజాస్వామ్య మౌళిక లక్షణాల అమలుకు వీలుగా రూపొందించిన 73, 74 రాజ్యాంగ సవరణలకు నేటి పాలకులు గండి కొడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే ఒకే ప్రజా, ఒకే రాజ్యం, ఒకే చట్టం పేరుతో కేంద్రంలో తిష్టవేసుకున్న పాలకులు భారత రాజ్యాంగ పీఠాన్నే మార్చి, ఆర్యజాతికి చెందిన మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలనే కుట్రలో భాగంగానే ఎన్.ఆర్.సి., సీ.ఏ.ఏ., ఎన్.పి.ఆర్. లాంటి పౌరసత్వ చట్టాల సవరణల అమలుకు పాల్పడితే ప్రజా ఆగ్రహాన్ని చవిచూడవలసి వచ్చిందని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో గాంధి, నెహ్రూ, అంబేద్కర్ లాంటి మహనీయులు అందించిన ప్రజాస్వామ్య లౌకిక స్ఫూర్తితో మనువాద సిద్ధాంతాన్ని బలంగా తిరస్కరించి, ఈదేశ రాజ్యాంగ ధర్మశాస్త్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మణిపూర్, హర్యానాలో జరిగిన ఘటనలు మతతత్వ శక్తుల క్రూరత్వానికి నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. చట్టబద్ధ పాలనలో ఉత్తరప్రదేశ్ బుల్ డోజర్ సంస్కృతిని పెంపొందిస్తున్నారని మండిపడ్డారు. మతమౌఢ్యంతో కళ్ళుమూసుకు పోయి రెచ్చగొట్టే ఉన్మాద చర్యలకు పాల్పడేవారు మతోన్మాద ఉగ్రవాద ప్రేరేపిత చర్యలలో బాగంగా అర్థం చేసుకొని, తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. ఇప్పటికైన కేంద్ర, ఆయా రాష్ట్రాల పాలకులు రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటామని చేసిన ప్రమాణాల అనుగుణంగా స్వేచ్ఛ, స్వతంత్ర్య, సర్వమత సౌభ్రాతృత్వానికి పాటుపడాలని, అప్పుడు మాత్రమే ఈదేశ రాజ్యాంగ నిర్మాతకు 68 వర్ధంతి సందర్భంగా సమర్పించే నిజమైన కృతజ్ఞతాంజలులు అవుతుందని స్పష్టం చేశారు. ఈపై కార్యక్రమంలో ఇఫ్టూ షేక్ షావలి, ఐపిఓడబ్ల్యూ పి.సునీత, ముస్లిం వెల్ఫేర్ కమిటీ కార్యదర్శి టి.కాలేషా, సభ్యులు సైయద్, వహీద్, జమాల్, ఇస్మాయిల్, ముర్తుజా, నాజీమ్, భహుజన రక్షణ సమితి ఎం.డి.జావేద్, నాగమణి తధితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. సమావేశం ప్రారంభంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసీ, ఘన నివాళులు అర్పించారు.

# టీడబ్ల్యూజేఎఫ్ ముమ్మాటికీ జర్నలిస్టుల పక్షమే

- -పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షమైతే ప్రమాదకరం
- -జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం
- -విజయవంతంగా పాతబస్తీలో సభ్యత్వ నమోదు



**హైదరాబాద్ డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టుల పక్షమే ఉండాలి తప్ప పాలకుల పక్షం ఉండకూడదని, అలా ఉంటే ప్రమాదకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. తమ సంఘం ముమ్మాటికి జర్నలిస్టుల పక్షమే అని, జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యలపై పోరాడుతుందని అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం పాత బస్తీ హరిబౌలిలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. హెచ్ యు జె అధ్యక్షులు అరుణ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా మారిందని, ఒకవైపు యాజమాన్యాలు,మరోవైపు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు మూలిగే నక్క మీద తాటిపండు పడినట్టు ఉందని అన్నారు. కోర్టు తీర్పుతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని, జీవో 239 సమీక్ష కోసం కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలతో పాటు అక్రెడిటేషన్లు,హెల్త్ కార్డులు తదితర సమస్యలపై త్వరలో పోరాటం చేస్తుందని మామిడి సోమయ్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు జరుగుతుందని,జర్నలిస్టులందరూ సభ్యులుగా చేరాలని ఆయన కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, కుల,మతాలకు అతీతంగా కలం కార్మికులంతా ఏకం కావాలని, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, అన్ని జిల్లాల్లో వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యులుగా చేరి సమస్యలపై జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు చలువాది విజయానందరావు, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాజశేఖర్, హెచ్ యూజే ఉపాధ్యక్షులు సర్వేశ్వర్ రావు, సదాశివం రమేష్, బుర్రగల్ల కాలెబ్, పెండ్యాల లక్ష్మణ్, వెంకటస్వామి, బ్రహ్మయ్య, రఫీ, ముత్యాలు, సూర్యం, సాదత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# భావి తరాలకు స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్... ఎంపిపిగాంధి..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** భారత రత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం ఎంపిపి మార్క పూడి. గాంధీ ఆధ్యా క్ష తన ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పించారు..ఈ సందర్భంగా గాంధీ మాట్లాడు తూ బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటు పడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడు.గా భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారు. భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారు. దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రాత:స్మరణీయుడు. ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలి. ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలి. అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ. జి. శ్రీను. ఏవో సిద్ధారెడ్డి. ఈ ఓ ఆర్ డి సుభారావు. ఇతర సిబ్బంది మరియు భారత్ గ్యాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో తూర్పు బజార్ దళితవాడలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ముండ్లపాటి ప్రసాద్ మాస్టారు. కొలిపాక బ్రహ్మం. మాజీ సర్పంచ్.జిల్లేపల్లి సుధీర్ బాబు. తెలుగు రైతు సంఘ. నాయకులు నల్లపునేని. పూర్ణ చంద్ర రావు.ఎస్ సి సెల్ నాయకులు ముండ్లపాటి రాము.శివాజీ. తెలుగు మహిళా తాట్టి పూడి. అరుణ.కంచిపోగు రవి. తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ కళ్యాణ కట్ట వద్ద బి.ఆర్. అంబేద్కర్ కు ఘన నివాళులు



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు గ్రామం లో శుక్రవారం శ్రీ తిరుపతమ్మ దేవస్థానం కేశఖండశాలలోనాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68. వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కోల్లిపాక బ్రహ్మం మాట్లాడుతూ మన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎస్టి ఎస్సి బీసీలకు ఆరాధ్యుడు గొప్ప తత్వవేత బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘనంగా నివాల్లుళ్ళు అర్పించి న్నారు. కార్యక్రమంలో కొలిపాక రాము ఏలూరు శ్రీనివాసరావు కొలిపాక కృష్ణ కొలిపాక వెంకట్రావు కొలిపాక నాగేశ్వరరావు ఏలూరి కృష్ణ ఏలూరి గోపి ఉప్పు నరసింహారావు ఉప్పు లక్ష్మీనారాయణ ఆదిమూల నరసింహారావు.సాయి. మరియు నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులుపాల్గొన్నారు.. డౌ న్ సెంటర్ లో... పెనుగంచిప్రోలు లోని పడమర బజారు దళిత వాడ డౌ న్ సెంటర్ లో డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 68 వ. వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపిటి సి కాలేశ్వర రావు బి ఆర్ విగ్రహం కు పూల మాలలు వేసి ఘనంగా నివాల్లుళ్ళు అర్పించిన్నారు. ఈ కార్యక్రమంలో గేరా. నవీన్. కొచ్చర్ల. శ్రీను. దొడ్ల. వంశీ. నం బూరు. గోవర్ధన్. మరియు అంబెద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ రాజశేఖర్ ను పరామర్శించిన యార్లగడ్డ



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** పితృవియోగంతో దుఃఖసాగరంలో మునిగి పోయిన సీనియర్ జర్నలిస్ట్, ఏపియుడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ ను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు. రాజశేఖర్ తండ్రి సూర్యనారాయణ గత నెలలో మృతి చెందగా శుక్రవారం మధ్యాహ్నం హనుమాన్ జంక్షన్ లోని రాజశేఖర్ స్వగృహానికి చేరుకున్న యార్లగడ్డ రాజశేఖర్ ను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమం లో పరుచూరి రామకృష్ణ, అక్కినేని గోకుల్, పొట్లూరి బెనర్జీ, అక్కినేని శ్రీనివాస ఫణింద్ర, లింగం శ్రీధర్, చలసాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రంగయ్యప్పారావుపేట రోడ్డుకు మోక్షం



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** ప్రధాన రహదారి గోతుల మయంగా మారడంతో తీవ్ర ఇబ్బం దులు పడుతున్న బాపులపాడు మండ లం రంగయ్యప్పారావుపేట గ్రామస్తుల కు ఊరట లభించనుంది. అప్పారావు పేట రోడ్డు ఇబ్బందులను గ్రామానికి చెందిన పరుచూరి రామకృష్ణ ఇటీవల సోషల్ మీడియాలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన రోడ్డు సమస్యను పరిష్కరిస్తానని సోషల్ మీడియా వేదికగా హామీ ఇచ్చారు. ఈ మేరకు శు క్రవారం మధ్యాహ్నం సీనియర్ జర్నలిస్టు రాజశేఖర్ పరామర్శించేందుకు హనుమాన్ జంక్షన్ వచ్చిన యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి ఈ సమస్యను పరిచూరి రామకృష్ణ తీసుకువెళ్ళి సోషల్ మీడియాలో స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వెంటనే స్పందించిన యార్లగడ్డ రహదారి సమస్యపై అధికారులతో మాట్లాడానని తెలిపారు. వారం రోజుల్లో అప్పారావుపేట రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# భూ సమస్యల పరిస్కారం కోసమే రెవిన్యూ సదస్సులు-జెసి నిధి మీనా



**మైలవరం,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** భూ సమస్యల పరిస్కారం కోసమే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తు న్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా అన్నారు.మండలంలోని మొరసు మిల్లి గ్రామంలో శు క్రవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సు కు జాయింట్ కలెక్టర్ నిధి మీనా హాజరయ్యారు.ఈ సందర్భం గా జెసి రైతులు నుంచి అర్జీలు స్వీకరిం చారు.రైతుల నుంచి మొత్తం 50 అర్జీలు వచ్చాయని రెవిన్యూ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దారు గడ్డం బాలకృష్ణా రెడ్డి,గ్రామ సర్పంచ్,అటవీ శాఖ,దేవాదాయ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, గ్రామస్తు లు, రైతులు హాజరయ్యారు.

# పెద్ద పాలపర్రు గ్రామ ప్రముఖులు మేరుగుమాల సత్యనారాయణ మృతి



**ముదినేపల్లి,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** పెదపాలపర్రు గ్రామ ప్రముఖులు, ముదినేపల్లి ముదినేపల్లి ప్రాంత యాదవ ముఖ్యులు మెరుగుమాల సత్యనారాయణ (85 సం.) గత కొంతకాలంగా వైద్య చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. వీరికి భార్య, నల్గురు కుమారులు, ఇరువురు కుమార్తెలు కలరు. వ్యవసాయ కుటుంబానికి చెందిన సత్యనారాయణ గ్రామంలో బి. సి. వర్గాలలో పెద్ద మనుషులలో ముఖ్యంగా నిలిచారు. ఇది భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, మాజీ సొసైటీ అధ్యక్షులు నెక్కంటి బాబురావు, టిడిపి నాయకులు ఈదర రాఘవేంద్రరావు, వైసిపి నాయకులు చల్లగుండ్ల వెంకట సుబ్రమణ్య వరప్రసాద్ (బుజ్జి), బీసీ నాయకులు కూచిపూడి వాసుదేవరావు, బీసీ సేవాదళ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగుమాల సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు. వీరికి భౌతిక కాయ వీధి భౌతిక కాయానికి పెద్దపాలపర్రు లోని స్మశాన వాటికలోని వారి పెద్ద కుమారుడు మెరుగుమాల వెంకట నారాయణ అంత్యక్రియలు నిర్వహించగా బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల అంగీకారంతో అధిక తేమ శాతం వున్న ధాన్యాన్ని కొనుగోలు చేయండి - సివిల్ సప్లైయిస్ డిఎం సతీష్





**మైలవరం,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** రైతుల అంగీకారంతో అధిక తేమశాతం వున్న ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలని సివిల్ సప్లైయిస్ డిస్ట్రిక్ మేనేజరు సతీష్ డిసిఎంఎస్ మరియు పిఏసిఎస్ సిబ్బందికి సూచించారు.మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్,పొందుగల గ్రామాలలోని ఆర్ ఎస్ కె లలో జిల్లా వనరుల కేంద్రం, విజయవాడ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి సివిల్ సప్లైయిస్ డిస్ట్రిక్ మేనేజరు సతీష్,డిడిఎ మాధవీలత, ఏడిఎ మోనీష,మైలవరం ఏడిఎ యమ్. శ్రీనివాసరావు హాజరయ్యారు.రైతుల కోసం సివిల్ సప్లైయిస్ డిపార్టమెంట్ నుంచి 100 టార్పాలిన్ పట్టాలు కొత్తగా అందుబాటులో ఉన్నాయన్నారు.ఇప్పటి వరకు మైలవరం మండలంలో 325 టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.డిడిఎ మాధవీలత విత్తనాన్ని రాబోయే సీజన్ కు స్వతంత్రం గా తయారుచేసుకోవాలని రైతులకు సూచించారు.చిరుపొట్ట దశలో పొటాష్ ఎరువు వేసుకోవటం వలన గింజ నాణ్యత మరియు రంగు పెరుగుతుందని తెలిపారు.సొంత విత్తనం తయారు చేసుకోవటం వలన కేళీలు రాకుండా నివారించుకోవచ్చని తెలిపారు. అనంతరం వరి, మొక్కజొన్న పొలాలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. సంధ్యారాణి, విఏఏ లు పాల్గొన్నారు.

# బాలికలకు మార్షల్ ఆర్ట్స్ లో ఉచిత శిక్షణ - డా. మల్లాడి



**కాకినాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో బాలికల స్వీయ రక్షణ కొరకు తమ ట్రస్ట్ తరపున మార్షల్ ఆర్ట్స్ లో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కాకినాడ పార్లమెంట్ జనసేన ఎన్నికల కమిటీ ఇన్చార్జి, మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా. మల్లాడి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రంలో బాలికలపై జరిగిన దాడులు, పలు అవాంచనీయ సంఘటనలు తనకు బాధ కలిగించాయన్నారు . ఈ దుర్ఘటనలు ధైర్యంగా ఎదుర్కొనేలా పాఠశాల స్థాయి నుండే బాలికల్లో ఆత్మరక్షణ కళలపై శిక్షణ ఇచ్చేందుకు తమ ట్రస్ట్ తరపున ఒక మహిళా శిక్షకురాలిని నియమించామని, దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ నుండి ప్రాథమిక అనుమతులు పొందామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళలపై జరుగుతున్న సంఘటనలపై వేగంగా స్పందిస్తున్న విధానాలను, జిల్లా కలెక్టర్ ఆశయాన్ని ఆదర్శంగా ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో ఆర్టిస్ట్రీ - బ్రాండెడ్ జ్యువలరీ ప్రదర్శన



**కాకినాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కాకినాడ షోరూంలో "ఆర్టిస్ట్రీ షో" బ్రాండెడ్ జ్యువలరీ విశిష్ట ఆభరణాల ప్రదర్శన ప్రారంభమైంది. ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు,జాతి రత్నాభరణాలను మూడు రోజుల పాటు ప్రదర్శిస్తుందని నిర్వాహకులు తెలిపారు. నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు. "ఆర్టిస్ట్రీ షో" సందర్భంగా ప్రతి కొనుగోలుపై బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25శాతం వరకు తగ్గింపు, రత్నాభరణాలు,అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 25% తగ్గింపు,వజ్రాభరణాల వజ్రాల విలువపై 25శాతం తగ్గింపు ఉంటుందన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న బి.సి. నేత భేరి



**శంషాబాద్, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ తొండుపల్లి, యా. ఎస్. గార్డెన్ లో రెజ్లింగ్ కోచ్ చి" శ్రీకాంత్ యాదవ్, మౌనికల వివాహ వేడుకల్లో బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పాల్గొని నూతన దంపతులను నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని రెజ్లింగ్ కోచ్ గా జాతీయ స్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలని భేరి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మాజీ సర్పంచ్ అశోక్ కుమార్ యాదవ్, నిజాంబాద్ యాదవ్ సంఘం చైర్మన్ నందకిషోర్ యాదవ్, అందేలా కుమార్ యాదవ్, జాతీయస్థాయి రెస్లింగ్ పోటీల్లో అవకాశం దక్కించుకున్న నరేందర్ మరియు నేతాజీ నగర్ కాలనీ యోజన నాయకులు నరేందర్ యాదవ్, సంఘం సభ్యులు, బీసీ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పీఆర్ వృత్తి కళాశాలలో డా.బిఆర్.అంబేద్కర్ కు ఘన నివాళి





**కాకినాడ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** పీఆర్ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని ప్రిన్సిపాల్ మావూరి తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ .మానికిరెడ్డి సత్యన్నారాయణ , ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ నాణిబాబు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మానికి రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేశారని ఆయన జీవితం పేద విద్యార్థులకు ఆదర్శమని తెలిపారు. నానిబాబు మాట్లాడుతూ డాక్టర్ . బిఆర్.అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో జన్మించి,ఎన్నో కష్టాలు పడుతూ చదివి న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్ట మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిగా ఎదిగారని దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం కృషి చేశారని. 1956లో బౌద్ధ మతాన్ని స్వీకరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్.విద్యార్థులు, ప్రోగ్రాం అధికారులు పిల్లి విశివ ప్రసాద్,నిరంజన్ కుమార్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ ఒక జాతికి, ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదు

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** పట్టణంలోని కాకాని నగర్ ప్రభుత్వ విప్, మరియు శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.నియోజకవర్గ శాసన సభ్యురాలు మరియు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి దిక్సూచి అని, వివక్షకు గురైన అణగారిన వర్గాలను ఉన్నత స్థితిలో నిలిపిన మహోన్నత శక్తి అని అన్నారు.అంబేద్కర్ ఒక జాతికి,వర్గానికి చెందిన వ్యక్తి కాదని, అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక న్యాయంతో సామాజిక అసమానతలు లేని భారతదేశాన్ని నిర్మించడం కోసం రాజ్యాంగాన్ని లిఖించారని పేర్కొన్నారు.భారతదేశంలో ఎవరికి దక్కని అరుదైన గౌరవం ప్రపంచ ప్రఖ్యాత కొలంబియా విశ్వవిద్యాలయంలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించారని గుర్తుచేశారు.ప్రపంచమే గుర్తించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన గొప్పతనాన్ని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను సాధించడంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుంటారని, అన్నారు .గత ప్రభుత్వంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్నం అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య వంటి మహత్తరమైన పథకంలో అంబెద్కర్ గారి పేరు తొలగించి తాను పేరు పెట్టుకుని ఆ మహాత్ముని అవమానపరిచి అనంతరం ఆ పథకాన్ని కూడా నీరు కార్చిన గత పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అంబేద్కర్ గారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికుల ఆధ్వర్యంలో డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**మైలవరం,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా మైలవరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి జనసైనికులు పూలమాలలు వేశారు.అనంతరం ఆ పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, న్యాయకోవిదులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు పడిగల ఉదయ్,గజరావు శ్రీనివాసరావు,చంద్రాల మురళీకృష్ణ, మాదినేని చిన్న రామారావు,మేరుగ నాని,ఉయ్యూరు నాగరాజు,పసుపులేటి నాగరాజు,బాలబోలు వెంకయ్య, పుచ్చ కాయల తిరుపతిరావు,తాళ్ల శివకృష్ణ, ఎడ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వై సి పి. రాష్ట్ర అధికార ప్రతినిధి గా వేల్పుల..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన దళిత నేత మాజీ నెడ్ కాప్ చైర్మన్ వేల్పుల.రవికుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా రవి కుమార్ కు వై యస్ ఆర్ పార్టీ నాయకులు, అభిమానులు హార్దిక శుభాకాంక్షలు. తెలిపారు.

# భారత రత్న కు ఘన నివాళి

**కృత్తివెన్ను,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** భారత స్వాతంత్ర్య సమర యోధుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం ఆయనకు ఘన నివాళులు అర్పించారు.పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పి నీడి సూర్య ప్రకాష్ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆ యన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ఆశా జ్యోతి ,మహా మేధావి,సంఘ సంస్కర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాత గా అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రజా స్వామ్య పరిరక్షణకు దైన ఆ మహనీయునికి భారత ప్రభుత్వం ఆయనకు నివాళులు అర్పిస్తూ భారత రత్న ఇచ్చి గౌరవించిందన దని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో విజయ్ కుమార్, యేసు బాబు జె రాజ్య లక్ష్మి,జి రాజ్య లక్ష్మి కొప్పినీడి కనక దుర్గ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల రావమ్మ కుంకుమ పూజ



**ఆగిరిపల్లి, డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** శ్రీ శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ ఆలయంలో శుక్రవారం అయ్యప్ప మాలదారులు కుంకుమ పూజ నిర్వహించారు. నక్కన బోయిన శ్రీమన్నారాయణ (పండు గురు స్వామి) పామర్తి నరసింహారావు (నరసయ్య) గురుస్వాముల నేతృత్వంలో సుమారు 40 మంది అయ్యప్ప మాల దారులు అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. మండల దీక్ష కాలంలో మాల ధరించిన ప్రతి అయ్యప్ప తెలిసి తెలియక చేసిన తప్పులను మన్నించి కాపాడవలసిందిగా కోరుతూ అయ్యప్పకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు..



**చల్లపల్లి: అవనిగడ్డ,డిసెంబర్ 6 (వార్తాప్రభ) :** రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం చల్లపల్లి గ్రామ పంచాయతీలో రెవిన్యూ సదస్సు జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గత కొన్నేళ్ళ నుంచి పెండింగులో ఉన్న రెవిన్యూ సమస్యలకు ఈ వేదిక ద్వారా శాశ్వత పరిష్కారం చూపించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మోపిదేవి మండలం పులిగడ్డ తదితర చోట్ల నిర్వహించిన సదస్సుల్లో బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. సదస్సులో జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆర్.సీ.అనంత కుమార్, ఎంపీపీ కోట విజయ రాధిక, తహసీల్దార్ వనజాక్షి, ఎంపీడీఓ డాక్టర్ అనగాని వెంకటరమణ, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఆర్ఐ కృష్ణమోహన్, ఏవో జీ.సాయిసింధు, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

